## చదువుతో పాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలి - కలెక్టర్ పమేలా




9లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, జూన్ 2023 | 16 పేజీలు




# ప్రైవేట్ పాఠశాలలపై పోర్టల్ నిఘా

వివరాలన్నీ పోర్టర్‌లో నమోదు

అధిక ఫీజుల నియంత్రణకు చర్యలు

అమలుకు అధికారుల కార్యాచరణ



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రతి ఏటా కొత్తగా ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటు చేస్తుండడంతో ప్రైవేట్ స్కూళ్ల సంఖ్య పెరుగుతుంది. వాటితో పోటీ పడేందుకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. దూరపు కొండలు నునుపు అన్నట్లు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఫీజులు అధికమైనప్పటికీ కొందరు వెనకడుగు వేయడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పూర్తి స్థాయిలో నాణ్యమైన విద్య అందడం లేదనే ఉద్దేశ్యంతో పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కూడా పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు నూతన సంస్కరణలు తీసుకువచ్చి పథకాలు ప్రవేశపెట్టి అమలు

వివరాలు 2లో..

## యోగాతోనే శారీరక, మానసిక ఆరోగ్యం



- దీర్ఘకాలిక వ్యాధుల పరిష్కారానికి దోహదం
- యోగా సాధనకు పెరుగుతున్న ఆదరణ
- జీవితంలో భాగం కావాలంటున్న గురువులు
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

2లో...



## ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక, నాణ్యమైన విద్య

- సర్కార్ బళ్లకు పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- అద్భుత ఫలిలాలు సాధిస్తున్న గురుకులాలు
- నల్లగండలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు
- విద్యాదినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి
- విద్యార్థులకు రాగిజావా పంపిణీ కార్యక్రమం ప్రారంభం

వివరాలు 16లో..




## పిఎసిఎస్ సిబ్బందిని నిర్బంధించిన రైతులు



వివరాలు 8లో..

# ప్రైవేట్ పాఠశాలలపై పోర్టల్ నిఘా

మొదటి పేజీ తరువాయి

చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను అగ్రభాగాన నిలపాలని, ప్రైవేట్ పాఠశాలలకు తామేమీ తక్కువ కాదని రుజువు చేసేందుకు అవకాశం ఉన్నంత మేరకు చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలపై నిఘా పెట్టింది. నాణ్యత లేని భోదనకు చెక్ పెట్టేందుకు అధిక ఫీజుల వసూళ్లను నియ ంత్రించేందుకు ప్రతి స్కూల్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు పోర్టల్ నిఘా ఉంచనుంది. ఈ నెలాఖరు వరకు పోర్టల్ నిఘా ఉంచేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని సమాచారం. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున: ప్రారంభం అయినప్పటి నుండి పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నియంత్రించాలంటూ ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేస్తున్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ పాఠశాలలపై మరింత నిఘా ఉంచేందుకు విద్యాశాఖ ముందుకు వస్తుంది. ప్రైవేట్ పాఠశాలలన్నింటిని ఆన్‌లైన్ పరిధిలోకి తేవాలన్నదే విద్యాశాఖ ఉద్దేశ్యం. ఇందులో భాగంగా పోర్టల్‌ను రూపొందించేందుకు ప్రయత్నిస్తుందని సమాచారం. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కూడా తెలుస్తుంది. విద్యార్థుల సంఖ్య వారి వివరాలు, ప్రభుత్వం నుండి అనుమతి పొందిన సెక్షన్లు, ఉపాధ్యాయులు ఎంత మంది, ఏఏ సబ్జెక్టులు భోదిస్తున్నారు? వారి అర్హతలు, విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజులు తదితర వివరాలతో పోర్టల్‌ను రూపొందిస్తున్నారు. పోర్టల్ ఏర్పాటుపై విద్యాశాఖ అధికారులతో ఇటీవల కాలంలో సమావేశం కూడా జరిగినట్లు సమాచారం. ప్రైవేట్ స్కూళ్ల సమాచారం ఇప్పటి వరకు జిల్లా అధికారుల పరిధిలోనే ఉండేది. ఇక మీదట విద్యార్థుల తల్లిదండ్రులు వివరాలు తెలుసుకునేలా వెసులుబాటు కల్పించనున్నారు. పాఠశాల విద్యను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు సంస్కరణలు తీసుకువచ్చేలా ప్రభుత్వం భావిస్తుంది. ప్రైవేట్ విద్యా సంస్థలపై నియంత్రణ లేకపోతే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అధికారులు యోచిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి భోదన చేయిస్తున్నట్లు తేలింది. విద్యలో నాణ్యాతా ప్రమాణాలు తగ్గుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లలో సైతం అర్హత ఉన్న టీచర్లనే భోదన చేసేందుకు నియమించుకునేలా చర్యలు చేపట్టింది. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మాత్రం అర్హతలు ఉన్న వారిని నియమించినట్లు రికార్డుల్లో పేరొ ్కంటున్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అర్హత లేని ఉపాధ్యాయులతోనే భోదన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పోర్టర్‌లో అన్ని వివరాలు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఒక వైపు తల్లిదండ్రులు, మరో వైపు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాధులు చేస్తున్నారు. వీటిని కట్టడి చేసేందుకే ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ కావడంతో అర్హత కలిగిన టీచర్లు పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నారు. ఈ క్రమంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని వారు భోదిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నాణ్యతతో కూడిన భోదన చేసేందుకు అన్ని వివరాలను నమోదు చేసేందుకు, అధిక ఫీజులను నియంత్రించేందుకు ప్రైవేట్ పాఠశాలలపై పోర్టల్ నిఘా ఉంచుతున్నారు. ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే భాస్కర్ రావు



**వేములపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద ఆధునీకరించబడిన నియోజకవర్గంలోని వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట ప్రాథమిక పాఠశాలలను మంగళవారం మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అరకొర వసతులతో వెలసిన గోడలతో ప్రభుత్వ పాఠశాలలు ఉండేవని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో సకల వసతులతో కొత్తరూపును సంతరించుకునేలా ప్రతిష్టాత్మకంగా మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని 26065 పాఠశాలలుండగా మొదటి విడత మన ఊరు-మన బడి కార్యక్రమం కింద 35శాతం 9123 పాఠశాలలను ఎంపికచేసి 3499కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరించనున్నట్లు తెలిపారు. పాఠశాలల ఆధునీకరణతో 13లక్షల మంది విద్యార్థులు లబ్ధిచేకూరుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమతుల పౌష్టికాహారాన్ని అందించుటకు విద్యా దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థికి 250గ్రాముల పోర్టిఫైడ్ రాగిజావ అందిస్తున్నామని, మధ్యాహ్న బోజనం మెనూలో వెజిటబుల్ బిర్యానితోపాటు కోడిగుడ్లు అందించనున్నట్లు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులకు విటమిన్లు మినరల్స్ అంది శారీరకంగా, మానసికంగా వికాసం చెందుతారన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాలల్లో ఆధునీకరించబడిన కార్పోరేట్ స్థాయి వసతులు చక్కటి మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరారు. పాఠశాలల్లో వంటచేసే కార్మికుల గౌరవ వేతనం నెలకు 3000రూపాయలు పెంచనున్నట్లు పేర్కొన్నారు. బడుగు బలహీన మైనారిటీ వర్గాల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి తెలంగాణ సమాజంలో సాంఘిక సామాజిక అసమానతలు రూపుమాపుటకు సిఎం కెసిఆర్ భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా 1232 గురుకులాలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించి జాతీయ స్థాయిలో గురుకుల విద్యార్థులు ఇతరులతో పోటీపడే విధంగా విద్యార్థులను తయారుచేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన జరగాలని గత సంవత్సరం 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ఈ విద్యా సంవత్సరం తొమ్మిదవ తరగతి వరకు పొడిగించామన్నారు. విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్యాలను సులభంగా బోధించుటకు ఉపాధ్యాయులందరికీ వృత్యంతర శిక్షణ అందించి తరగతి గదిలో ఆకర్షణీయమైన బోధనా పద్ధతులు అనుసరించి విద్యార్థులందరూ ఆంగ్లంలో మాట్లాడే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపరుచుటకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారని పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు ఇప్పటినుంచి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 70 పాఠశాలలను మన ఊరు-మన బడి మొదటి విడతలో ఎంపికచేసి 30కోట్ల రూపాయల వ్యయంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని త్వరితగతిన పూర్తిచేసి ఆగస్టు 15నాటికి అన్ని పాఠశాలలను ప్రారంభించుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో 28 పాఠశాలల్లో పఠనాభివృద్ధి కొరకు 28 లైబ్రరీ కార్నర్లను, 20 ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులను నెలకొల్పామన్నారు. ప్రత్యేక శిక్షణ, విశేష అనుభవమున్న ఉపాధ్యాయులు భ్రుత్వ పాఠశాలల్లో ఉన్నారని ఉపాధ్యాయుల సేవలు వినియోగించుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, రైతబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు పుట్టల సునీతకృపయ్య, జడ్‌పిటిసి సభ్యురాలు ఇరుగు మంగమ్మ వెంకటయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపిటిసి పల్లా వీరయ్య, సర్పంచులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బషీర్, ఏఈ దినేష్ రెడ్డి, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, మండల నోడల్ అధికారి మంగళ, ఎస్ఎంసి ఛైర్మన్లు బంటు సైదమ్మ, జానిపాషా, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీనివాస్, పిండి సతీష్‌రెడ్డి, రేగూరు రాము, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# యోగాతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

## మానసిక, శారీరక సమస్యలు దూరం
## దీర్ఘకాలిక వ్యాధుల పరిష్కారానికి దోహదం
## యోగా సాధనకు పెరుగుతున్న ఆదరణ
## జీవితంలో భాగం కావాలంటున్న గురువులు
## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చిట్యాల రూరల్, జూన్ 20 ప్రభాతవార్త :** యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుంది. మానవుని నిజ జీవితంలో బిజీ బిజీగా గడుపుతున్న నేటి తరుణంలో అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నాము. ప్రతి రోజు కాస్తంత సమయాన్ని



కేటాయిస్తే మన ఆరోగ్య సమస్యలను అన్ని దూరం చేసుకునే మన చేతుల్లోనే ఉందన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. యోగాతోనే శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతు ందని ప్రస్తుత కాలంలో యోగా ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. వేలాది ఏళ్ల క్రితం రుషులు, మనకు అందించిన సంప్రదాయ యోగా, ధ్యానం ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధుల నివారణకు, ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి దోహదం చేసే యోగా ప్రముఖమైనది. ఎనిమిదేళ్లుగా యోగాను కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆచరణలోకి తీసుకువచ్చి విస్తృత ప్రాచుర్యం కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగా దినోత్సవం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటుంది. యోగా సాధన చేసే వారిని మూడు రకాలుగా చెప్పుకోవచ్చు. మొదటి రకం వారు మోక్ష సాధన కోసం యోగా మార్గాన్ని అనుసరిస్తారు. వీరికి ఇహలోక సుఖాల పట్టింపులు ఉండవు. రెండో రకం వారు శారీరక, మానసిక ఆరోగ్యాలను కాపాడుకోవడానికి యోగాను అభ్యసిస్తారు. మూడవ రకం వారు దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసుకోవడానికి మాత్రమే యోగా చేస్తారు. యోగా సాధనాలలో యోగాసనాలు వేయడం ఒక ప్రక్రియ. యోగాసనాల వలన శరీరం లావెక్కడం, ముఖం తేజస్సుతో కళకళలాడుతుంది. శివపార్వతులతో యోగాసనాలు ఆవిర్భవించినట్లు పురాణ కథలు చెబుతున్నాయి.

**పాటించాల్సిన నియమాలు:**

మానసికంగా సంసిద్ధంగా ఉండాలి. క్రమం తప్పకుండా నిత్యం సాధన చేయాలి. గాలి, వెలుతురు లభించే ప్రదేశాన్ని ఎంచుకోవాలి. కడుపు ఖాళీగా ఉన్నప్పుడు సాధన చేయాలి. లేని యెడల ఆయాసం కలుగుతుంది. ఆహార నియమాలు ఖచ్చితంగా పాటించాలి. శాఖాహారం తీసుకుంటే చాలా మంచిది. మసాలా, ఉప్పు, కారం, నూనె ఉన్న ఆహార పదార్ధాలు తగ్గ ించాలి.

**వ్యాయామ విద్యలో అంతర్భాగంగా యోగా...**

దశాబ్ద కాలంగా వ్యాయామ విద్యలో పూర్తి స్థాయిలో యోగాను అంతరా ్భగం చేశారు. దీని వలన కొన్ని పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. ఇందులో పట్టభద్రులైన వారు యోగా కేంద్రాలను స్వంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వారికి జీవనోపాధిగా ఎంతో ఉపయగపడుతుంది.



**ప్రపంచ వ్యాప్తంగా యోగా చేస్తున్నారు: రుద్రారపు మల్లేష్, యోగా శిక్షకుడు**

సర్వ రోగాలను నయం చేసుకునే అవకాశం ఒక్క యోగా ద్వారానే సాధ్యపడుతుంది. ప్రస్తుతం యోగాసనాల ద్వారా అనేక రకాల దీర్ఘకాలిక రోగాలను నయం చేసుకోవచ్చు. గత ఎనిమిదేళ్లుగా పలు పాఠశాలల్లోని విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్నాను. యోగా శిక్షణ పొందుతున్న విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, దేశవ్యాప్తంగా జరిగే పోటీలలో బహుమతులు పొందేలా ప్రోత్సహిస్తున్నాను. యోగాను అందరూ నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం చాలా సంతోషకరం.



**యోగా సర్వరోగ నివారిణి: పల్లపు బుద్దుడు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటం**

సర్వ రోగాలను నయం చేసుకునే అవకాశం ఒక్క యోగాతోనే సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరికీ యోగా ఎంతో అవసరం. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. హ్యాపీనెస్, యోగ, మెడిటేషన్, సుదర్శన క్రియ, ద్యాన పద్ధతులను తెలుపుతూ సాధన చేయిస్తున్నాము. రవిశంకర్ గురూజి కనుగొన్న సుదర్శన క్రియ అనే లయబద్ధమైన సాధనలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి. దీన్ని విశ్వవ్యాప్తం చేయడానికి అందరూ కృషి చేయాలి.

# ప్రభుత్వ పాఠశాలలు కళకళ... ప్రైవేట్ పాఠశాలలు వెల వెల..

**- బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యాలయాలకు మహర్ధశ**

**- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**





*నేరేడుచర్లటౌన్ జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాఠశాల విద్యార్థులకు సమకూరుస్తున్న సౌకర్యాలు, వసతులతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతుండగా ప్రైవేట్ పాఠశాలలు వెల వెలబోతున్నాయని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగం గా విద్య దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురం బిసి గురుకుల పాంశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేసి మండలంలోని కల్లూరు గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, పాఠశాలలో మన ఊరు, మనబడి కార్యక్రమంలోభాగంగా రూ.22.50లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలించుకోలేరని, విద్యుత్, నీళ్లు, ఉద్యోగ సమస్యలు మరింత ఉత్పన్నమవుతాయని ఆరోపించిన వారు నేడు ముక్కున వేలేసుకోనే విధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి వసతి, డిజిటల్ క్లాసులు, నైపుణ్యం గల ఉపాధ్యాయులు, మెరుగైన మధ్యాహ్న భోజనం, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, దుస్తులు తదితరాలు అందించడంతో విద్యార్థులందరు పాఠశాలలవైపు మొగ్గు చూపుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలంటేనే ఆసక్తి చూపేవారు కాదని అన్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. మొదట ఎమ్మెల్యేకు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్‌మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం , వైస్ ఎంపిపి తాళ్లూరు లక్ష్మినారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్‌కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, వైస్ చైర్మన్ సోమగాని మురళి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మండల విద్యాధికారి శత్రునాయక్, ఎండివో శంకరయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరు సర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి నందిపాటి నాగవేణి, కౌన్సిలర్ షేక్ బాషా, గురుకులపాఠశాల ప్రిన్సిపల్ వెంకటప్పయ్య, బిఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి చిత్తలూరి పెదసైదులు,మాజీ జడ్‌పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాబు, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాజేష్, పోకబత్తిని రాజేష్, నందిపాటి హిందుజ లూకాస్, ఆకుల జగతయ్య, సుంకర శ్రీరామ్మూర్తి, బుడిగ నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 20 ప్రభాతవార్త*



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్ రాజకీయాలలో, ప్రజాసేవకే జీవితం అంకితం చేస్తూ కష్టపడే కార్యకర్తలను తమ పిల్లలుగా గుర్తించి రాజకీయంగా ఉన్నతంగా అభివృద్ధి చేశాడని, నియోజకవర్గ అభివృద్ధికి మొదటి ప్రదాత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల రామ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ నూకల సుగుణ, పిఏసిఎస్ డైరెక్టర్ చిన్న రామ కృష్ణారెడ్డి, ఎండి.ముస్తాఫా, ఇంజమూరి శ్రీకాంత్, గురవయ్య, లింగయ్య, అజిత్‌రెడ్డి,రామ్‌కుమార్, వెంకన్న, సతీష్, అంజయ్య, రోషన్, పున్నయ్య, కనకయ్య, బాబు,నయిమ్ తదితరులుపాల్గొన్నారు.

## మార్కండేయస్వామి ఆలయ నిర్మాణమునకు రూ.2 లక్షలు మై హోం విరాళం

*మేళ్ళచెరువు జూన్ 20 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో నూతనంగా నిర్మిస్తున్న భద్రావతి భావన రుషిసహిత శ్రీభక్తమార్కండేయస్వామిఆలయ నిర్మాణమునకు మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్‌వారు రూ.2 లక్షల విరాళం చెక్కును ప్లాంట్ హెడ్‌శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆలయ అధ్యక్ష, కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సామినేటి రంగారావు, ప్రధాన కార్యదర్శి మామిడి కొండలు, పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, సిద్ధ వెంకటరత్నం, శ్రీహరితోపాటు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వేపలమాదారం గ్రామ అభివృద్ధికి రూ.10లక్షలు మై హోం విరాళం

*మేళ్ళచెరువు జూన్ 20 ప్రభాతవార్త*



మండలంలోని వేపలమాదారం గ్రామంలో మంగళవారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసంమై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారు రూ.10లక్షల విరాళం చెక్కును ప్లాంట్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సర్పంచ్ సోమనబోయిన సునిత బాలరాజుకు చెక్కును అందజేశారు. మై హోం ఇండస్ట్రీయస్‌యజమానులకు, అధికారులకు, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అమరనాయిని కొండలరావు, షేక్ మస్తాన్ సాహెబ్, అబ్బాస్, పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, అప్పలరాజు, సిద్దం వెంకటరత్నం, శ్రీహరితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా విద్యార్థుల ర్యాలీలు

*మేళ్ళచెరువు జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో విద్యార్థుల ర్యాలీలు కన్నుల పండువగా జరిగాయి. అన్ని పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులందరికీ శ్రద్ధగా చదువులు చెప్పాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో భూక్య సైదానాయక్, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## టిఆర్ఎస్‌లో చేరిన ఇంతియాజ్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

*నేరేడుచర్లటౌన్ జూన్ 20 ప్రభాతవార్త*




నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన షేక్ ఇంతియాజ్ బిఆర్ఎస్‌లో మంగళవారం చేరగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, సీనియర్ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి రాములు, పోతబత్తిని రాజేష్, షేక్ ఇన్తియాక్, గుంజ సైదులు, ఇంజమూరి రాజేష్, పోకబత్తిని శేఖర్, బుడిగె చంద్రయ్య, చిట్యాల శ్రీను, నక్క గిరిబాబు, చింతలచెరువు సైదులు, సైదా, ఎస్‌కె.బాషా, మహిళ నాయకురాళ్లు నక్క రమాదేవి, గంట ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి జన్మదిన వేడుకలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 20 ప్రభాతవార్త*



వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి జన్మదిన వేడుకలను నేరేడుచర్లలో మంగళవారం వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పలకలు, బలపాలు, చాక్లెట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు భగవద్గీత పుస్తకాలు, డిక్షనరీలను అందజేశారు. గ్రామపంచాయితీ సమీపంలో ఉన్న సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ ఇంఛార్జ్ కందిబండ వాసంతి, వాసవిక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, మాజీ అధ్యక్షులు నటరాజు, గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం, వాసవిక్లబ్ సభ్యులు, వనితక్లబ్ సభ్యులుపాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

**జెడ్పిఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి**

*తిప్పర్తి, జూన్ 20, ప్రభాతవార్త:*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జాతీయ జెండాను నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విద్యా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలను తలదన్నే విధంగా అభివృద్ధి చేసిందన్నారు. ఈరోజు నుండి మండలంలోని అన్ని పాఠశాలలో రాగిజావాను ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలు కలిసి చేసిన ర్యాలీని ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో డిజిటల్‌క్లాసు రూమ్,లైబ్రరీలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విద్యా బోధించినప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయని పాఠశాలలో విద్యార్థులు హాజరు పెరుగుతుందన్నారు. మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామపంచాయితీలో లైబ్రరీని ప్రారంభించి విద్యార్థులకు రాగిజావా అందజేశారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, ఎంపిటిసి 1 పల్లెఎల్లయ్య, మర్రిగూడెం సర్పంచ్ పోకల సతీష్, మాజీ సర్పంచ్ జాకటిమోష ప్రధానోపాధ్యాయులు వెంకటమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరహరి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు

*కోదాడ రూరల్, జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ ప్రైవేట్, కార్పోరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం,



పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంటగా పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారన్నారు. పునాది నుండి పైకప్పు వరకు సర్కారు బడి బలోపేతం మన ఊరు – మన బడి ఆశయమన్నారు. అందరికీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, ఎంఈవో సలీం షరీఫ్, ఎంపిపిలు కవితరెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా నెమలిపురి పునరావాస కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు రమేష్, సర్పంచ్ ఆంధ్రజ్యోతి రవి, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు వీరబాబు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*కోదాడ రూరల్, జూన్ 20 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వంగవేటి వెంకటగురుమూర్తి సౌజన్యంతో నయానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 500 లీటర్ల వాటర్ ట్యాంకును అందించారు. ఈ సందర్భంగా వెంకటగురుమూర్తితో ఫ్రూట్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజును చిన్న పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో ఇష్టమని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన వస్తువులను ఇవ్వడం ఆనవాయితీగా చేసుకున్నానని తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వాసవి క్లబ్ ద్వారా సహకరించడానికి ముందుంటామన్నారు. అనంతరం వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కెసి గుప్తా విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. పాదచారులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ బాధ్యులు సేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, పోలిశెట్టి నవీన్, పబ్బ గీత, ఒరుగంటి



రమాదేవి, యాదా రాణి, దోగుపర్తి హైమావతి, గుడుగుంట్ల సాయి, చుండూరు నాగమల్లేశ్వరరావు, పత్తి నరేందర్, కొత్త శ్రీకాంత్, శ్రీరంగం లక్ష్మణ్, రాయపూడి వెంకటనారాయణ, వంగవీటి నాగరాజు, వెంపటి రంజిత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కోదాడ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త*



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, మాజీ టిపిసిసి అధ్యక్షుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే ఉత్తమ్ చేసిన అభివృద్ధి తప్ప మరెవరూ చేయలేదన్నారు. ఎంపి ఉత్తమ్ రానున్న రోజుల్లో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరింతగా తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కీతా వెంకన్న, హనుమంతరావు, బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, గంధం యాదగిరి, పాలూరి సత్యనారాయణ, బాగ్దాద్, జిల్లా కార్యదర్శి పిడతల శ్రీను, కాంపాటి శ్రీను, రేపూరి వెంకటాచారి, బాజాన్, దాదావలి, రజనీకాంత్, బాబా, దావల్, కుడుముల లక్ష్మీనారాయణ, పుల్లయ్య, శోభన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులవృత్తిదారులందరికీ ఆర్థిక సాయం చేయాలి

*మునగాల, జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన కులాలకు ఆర్థిక ప్రోత్సాహం కింద కుటుంబానికి లక్ష రూపాయలు పథకానికి ధరఖాస్తు గడువును పెంచి అందరికీ ఆర్థిక సహాయం అందజేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమకూరుస్తున్న నూతన పథకాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జూన్ 20లోపు ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం నిరక్షరాస్యులైన బిసి కులాలు ధరఖాస్తు చేసుకోవడానికి సమయం తక్కువ ఉండడంతో ధరఖాస్తు చేసుకోలేకపోయారని ధరఖాస్తు గడువును మరో నెల రోజుల పాటు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాష్యం వంశీ, బత్తుల కిరణ్, గడ్డం గోపి, తవడబోయిన సాయి, పేరం లక్ష్మణ్, కొప్పుల లోకేష్, దుస్స రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి నగదు పారితోషికం అందజేత

*చిట్యాల రూరల్, జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణ విద్యా దినత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు మాదగాని శంకరయ్య బుద్ధ భగవాన్ సాయి శివశంకర మారుతి ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు తరపున గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రూపని తేజస్వినిని శాలువాతో సత్కరించి రూ. 5116ల నగదు పారితోషికాన్ని సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవపాల, ఉపాధ్యాయులు దూదిగామ స్వామి, కోనేటి కృష్ణ, నాగయ్య, లతీఫ్, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కోదాడలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం

*కోదాడ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 22న కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో సముచిత పాత్ర పోషించిన నియోజకవర్గంలోని తొలి, మలిదశ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నట్లు మలిదశ ఉద్యమకారుడు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కోదాడలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, పట్టణంలోని తొలి, మలిదశ ఉద్యమకారులు ఇదే ఆహ్వానంగా భావించి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరవుతారని తెలిపారు.

## మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం

*అనంతగిరి, జూన్ 20 ప్రభాతవార్త*

ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్రిపురవరంలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి లక్ష్మీప్రసన్న కోరారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయ కూడదని, అనుమానిత లక్షణాలు ఉంటే ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించు కోవాలన్నారు. 57 రకాల ఉచిత రక్త, మల, మూత్ర పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగమౌనిక, కళావతి, విజయ్ కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధా, కిరణ్, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు పంట రుణాలు మాఫీ చేయాలి

*మునగాల, జూన్ 20 ప్రభాతవార్త*



లక్ష రూపాయలలోపు ఉన్న రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను అప్పుల నుండి ఆదుకుని కొత్త రుణాలను ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ జవహర్ లాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష రూపాయలలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు మాఫ్ఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న రైతులకు మాఫీ వస్తుందని ఆశపడిన రైతులకు వడ్డీలు, అప్పులు పెరిగి అప్పులపాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, మల్లారెడ్డి, గడ్డం వినోద్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, గొల్లపూడి కనకయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*మునగాల, జూన్ 20 ప్రభాతవార్త*




వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి జన్మదినం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. అదే విధంగా మునగాల అంగన్‌వాడీ కేంద్రంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును బహుకరించారు. హనుమాన్ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సిమెంట్ బెంచీని బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మాణికంఠ కుమార్, అన్నపల్లి రామారావు, వంగవేటి లోకేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, గన్నవరపు వెంకన్న, పోలిశెట్టి రమేష్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

## రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు

ప్రభాతవార్త, సూర్యాపేట

సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈ నెల 21న సూర్యాపేట మండలంలోని వదిరెవారిగూడెంలో ప్రవేశించనున్నందున ఘన స్వాగతం పలికి విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు కోరారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు తరలిరావాలన్నారు. భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికేందుకు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 21 నుండి 23 వరకు మూడు రోజుల పాటు సూర్యాపేట మండలంలో కొనసాగుతుందని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో భారీ సంఖ్యలో జనసమీకరణ చేసి కార్నర్ మీటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భట్టితో పాటు ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొంటారన్నారు. పాదయాత్ర నిర్వహణ తదితర అంశాలపై నకిరేకల్ నియోజకవర్గంలో పాదయాత్ర శిబిరం వద్ద భట్టి విక్రమార్కతో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమావేశమై విషయాలను చర్చించినట్లు చకిలం తెలిపారు. ప్రతిష్టాత్మకంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఈ యాత్రను నిర్వహిస్తున్నందున పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రాజేశ్వరరావు కోరారు.

# కెసిఆర్ పాలనలో ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు

నిడమనూరు, జూన్ 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ ప్రైవేట్, కార్పోరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో భోదన, సన్న బియ్యంతో మద్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేసు ్తన్న నేపధ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంటగా పెరుగు తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారన్నారు. పునాది నుండి పైకప్పు వరకు సర్కారు బడి బలోపేతం మన ఊరు - మన బడి ఆశయమన్నారు. అందరికీ మెరుగైన విద్య అందిం చాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగా యన్నారు. అనంతరం విద్యా ర్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, పిఎసి ఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య, మాజీ ఎంపిపి హనుమంతరావు, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఎంఈవో బాలునాయక్, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# హామీని నిలుపుకున్న ఎంపిపి

నాంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త


తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దాపురం గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి ఎవిరెడ్డిలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఎంపిపి శ్వేతా రవీందర్‌రెడ్డి గత విద్యా సంవత్సరంలో ఇచ్చిన మాట ప్రకారం 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ. 10 వేలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్ధికి రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలానికి చెందిన



విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారన్నారు. అదే విధంగా మంచిగా చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జల్లెల యాదమ్మ సైదులు, ఎస్‌కె అబ్బాస్, జల్లెల శ్రీను, కర్నె యాదయ్య, సపావత్ సర్ధార్, ఏదుల సుందర్, నాంపల్లి చంద్రమౌళి, ఈద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

నడిగూడెం, జూన్ 20 ప్రభాతవార్త




మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక పాఠశాలల్లో దశ్వాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. భిక్షం, ఉపాధ్యాయులు ధనమూర్తి, నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్లపై వెళ్తే కఠిన చర్యలు

మర్రిగూడ, జూన్ 20 ప్రభాతవార్త

ఉద్యోగస్తులు డిప్యుటేషన్లపై వెళ్తే కఠిన చర్యలు ఉంటాయని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిప్యుటేషన్ల కోసం పైరవీలకు తావు లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ద వహించి రాణించేందుకు కృషి చేయాలని కోరారు.



# మండలంలో విద్యా దినోత్సవం

నడిగూడెం, జూన్ 20 ప్రభాతవార్త



మండలంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం విద్యా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, మునీరోద్దీన్, కనకమ్మ, పుల్లయ్య తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కూడా విద్యా దినోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. గత సంవత్సరం 10వ తరగతిలో పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని డిమాండ్


నడిగూడెం, జూన్ 20 ప్రభాతవార్త



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని మంగళవారం స్థానిక కెజిబివి ము ందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కె. నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 476 కెజిబివిలలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ. 27 వేలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉదయగిరి, సుందరయ్య, అనూష, జ్యోతి, వెంకటమ్మ, రాములమ్మ, సౌందర్య, భద్రమ్మ, లక్ష్మీకాంతమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నడిగూడెం, జూన్ 20 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలాభి వృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాలు ఆయన హయాంలో అభివృద్ధి చెందాయన్నారు. రాజకీయంగా మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలుగూరి నాగరాజు, ఉపేందర్‌గౌడ్, వీరాచారి, శ్రీరాములు, అంజయ్య, సందీప్, అరవింద్, చరణ్, శ్రీను, వంశీ, శ్రీకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదలకు నాణ్యమైన విద్య: లలితాసక్రునాయక్

### ఘనంగా విద్యా దినోత్సవం

*చింతపల్లి(మిర్యాలగూడరూరల్), జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకల్లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో తెలంగాణ విద్యాదినోత్సవం కార్యక్రమాన్ని యుపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ భాణావత్ లలితాసక్రునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకుంటున్నాయని, నిరుపేదలకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వం రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలతో పాటు ఈ ఏడాది నోట్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోతు బాబు, ఫర్వీన్, పానుగోతు రవికాంత్, చలమళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న జరిగే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*



ఈ నెల 26న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 26వ తేది సాయంత్రం 4 గంటలకు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, రాష్ట్ర విద్యుత్‌ఖ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాల్టీకి మంజూరైన రూ.20 కోట్ల అభివృద్ధి నిధులతో మున్సిపల్ నూతన భవనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సిసి రోడ్ల నిర్మాణ పనులకు కెటిఆర్ శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. అదే రోజు సాయంత్రం జరిగే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జన సమీకరణకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సభకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో పాటు ఉమ్మడి జిల్లా జడ్పి చైర్మెన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, నాయకులు మామిడి సర్వయ్య, దూపటి రవిందర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాదినోత్సవం

*చండూరు రూరల్,20జూన్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా విద్యాదినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తవుతున్నట్లు తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సౌకర్యంకోసం 12లక్షల విలువగల పనులను ప్రారంభించారు. అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాఠశాలలో ప్రవేశపెట్టిన రాగిజావ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు.కార్యక్రమంలో ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,చండూరు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ గుర్రం మాధవి వెంకట్‌రెడ్డి, ఎంపిడివో యాకూబ్ నాయక్, ఎంఈవో గురువారావు, పంచాయితీరాజ్ డిఈ రఘుపతి, సర్పంచ్ పల్లె వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య, ఎస్ఎంసి చైర్మన్ రామకోటి, బిఆర్ఎస్ నాయకులుపెద్దగోని వెంకన్న, మాదగోని వెంకటేశం, జక్కలి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపికి స్థానం లేదు: బివి రాఘవులు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 20 ప్రభాతవార్త*



కమ్యూనిస్టులు ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపికి స్థానం లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుల బివి రాఘవులు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవిగ్రాండ్‌హోటల్‌లో మంగళవారం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయాల పరిస్థితుల -మన కర్తవ్యాలు అనే అంశంపై మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు ఉన్న ప్రాంతాల్లో బిజెపి అటలు సాగమని, అ ప్రమాదం నుండి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాల వైపు తిప్పాలని కోరారు. ప్రజా ఉద్యమాలకు అండగా ఉండటానికి శాసనసభలో కమ్యూనిస్టులు పార్టీల ప్రాతినిధ్యం అవసరమన్నారు. అఖిలభారత కమిటి నిర్ణయం మేరకు అయా రాష్ట్రాల్లో సర్ధుబాటు చేసుకునే వీలుందని చెప్పారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్న కలిపిసోతున్నామని, 12శాతం జనాభా ఉన్న ముస్లీంల సహకారంతోనే ఇప్పటి వరకు పార్టీలు అధికారంలోకి చేపట్టారని గుర్తు చేశారు. మోడి వస్తే రైస్‌మిల్లులని అదాని రైస్‌మిల్లులుగా మారిపోతాయని చెప్పారు. నల్ల చట్టాలు మళ్లి అమలు చేసే అవకాశం లేకపోలేదని, ఇప్పటికే ఎరువులు, గ్యాస్‌పై సబ్సిడిలు ఎత్తేసి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగేందుకు కారణమయ్యారని విమర్శించారు. మోడీ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ది చెప్పాలన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో..ఘనంగా జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో పెద్దలు మాజీ సిఎల్‌పి నాయకులు కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్‌ల పుట్టిన రోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యఅతిధిగా నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జానారెడ్డి అనాడు కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉన్నప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు రాష్ట్రంలో అన్ని పార్టీలను, కుల సంఘాలను, ఉద్యోగ సంఘాలను ఏకం చేసి తెలంగాణ జెఎసిగా ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖపాత్ర పోషించారన్నారు. భారత సైనిక దళంలో పనిచేసి దేశ సేవ కొరకు రాజకీయంలో చేరి బడుగు బలహీనవర్గాల కోసం అహర్నిశలు పాటపడుతున్న కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు అనాడు కాంగ్రెస్‌పార్టీ నుండి తెలంగాణ ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఢిల్లీలో అనేక రాజకీయ పార్టీల నాయకులను ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంట్‌లో అమోదింపజేసే విధంగా కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి బాలు, తమ్మడబోయిన అర్జున్, నాగునాయక్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, నాగలక్ష్మితో పాటు నాయకులు శ్రీనివస్, మోయిజ్, ఎంపిటిసిలఫోరం జిల్లా జనరల్ సెక్రటరీ బెజ్జం సాయి, మండల మైనార్టీ అధ్యక్షుడు గౌస్, బసవయ్యగౌడ్, వెంకటేష్‌గౌడ్, మస్తాన్, శరత్, నాగురాజు, కృష్ణనాయక్, తలకొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ రూరల్, జూన్ 20 ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమ ఫీజులు లక్షల రూపాయలు తీసుకుంటూ విద్యను వ్యాపారంగా మార్చిందని, తక్షణమే అ పాఠశాలను సీజ్ చేసి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మిర్యాల గూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల అడ్మిషన్ ఫీజు రూ.3వేలు, పాఠ్యపుస్తకాలు రూ.5వేల నుండి పదివేలు, స్కూల్ ఫీజు రూ.50వేల నుండి లక్షరూపాయల వరకు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తునప్పటికీ విద్యాశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారన్నారు. కార్పొరేట్‌స్థాయిలో లక్షరూపాయల ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు. అయన వెంట మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, శంభయ్య, పెద్దాపురం రమేష్, సైదులు, శ్రీనివాస్, శంకర్, లక్ష్మణ్, నాగరాజులున్నారు.

## వడదెబ్బకు వీరయ్య మృతి

*యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్), జూన్ 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన మలికంటి వీరయ్య(45) గత మూడు రోజుల క్రితం ఎండలకు తట్టుకోలేక వడదెబ్బకు గురై ఇంట్లోనే ఉంటూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు కుటుంబానికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం అదు కోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వీరయ్య ఎఐటియూసి సభ్యులుగా ఉంటూ సంఘంలో చురుకైన పాత్ర పోషించే వారన్నారు. అయన వెంట సైదులు, మల్లయ్య, నాగరాజు, వెంకటయ్య, రవి, గుర్వయ్య, అంజి, ప్రతాప్, రామకృష్ణ లున్నారు.

## 108 పైలెట్ కుటుంబీకులకు చెక్కు అందజేత

*నకిరేకల్, జూన్ 20 ప్రభాతవార్త :*



నకిరేకల్‌లోని 108 అంబులెన్స్ పైలెట్‌గా సేవలం దించి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన అబ్దుల్ హుస్సేన్ కుటుంబీకులకు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్విసెస్ 108 కంపెని ఆధ్వర్యంలో రూ.5లక్షల చెక్కును మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా 108 సేవల ప్రొగ్రాం మేనేజర్ నజీరుద్దిన్ అందజేశారు. ఆయన వెంట జిల్లా ఎగ్జిక్యూటివ్ అబ్దుల్ రహిమ్ తదితరులు ఉన్నారు.

## చదువు భావితరాలకు మార్గదర్శకం

మర్రిగూడ, జూన్ 20 ప్రభాతవార్త



కళ్యాణలక్ష్మి పథకం బాల్య వివాహాల అరికట్టడంలో దేశంలోనే తెలంగాణ సీఎం కెసిఆర్‌కు దక్కిందని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల విద్యా దినోత్సవ కార్యక్రమం సందర ్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువు భావితరాలకు మార్గదర్శకమని ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు నోట్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. యూనిఫామ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ప్రధానోపాధ్యాయులు కె. భిక్షమయ్య, ఉపాధ్యాయులు అంజయ్య, సుందరయ్య, మంజుశ్రీ, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, హైమావతి, సంధ్యారాణి, సలీం, సులేమాన్, నాగరాజు, హేమలత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

మర్రిగూడ, జూన్ 20 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, వ్యాపారవేత్త, సంఘ సేవకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి యాదగిరి, సంజీవని హాస్పిటల్ యజమాని డాక్టర్ అంజయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామిగౌడ్, ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్‌లు గూడపూర్ సర్పంచ్ కంచి జ్యోతి ప్రసాద్, డిగ్రీ కళాశాల లెక్చరర్ గోపగోని యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## విద్యతోనే విద్యార్థులు ప్రగతి సాధిస్తారు

### కర్ణ అనూష శరత్‌రెడ్డి

నాగార్జునసాగర్,జూన్ 20, ప్రభాతవార్త:



విద్యతోనే అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రగతి సాధిస్తారు అని నంది కొండ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జూన్ 2వ తేది నుండి నిర్వహిస్తున్న దశాబ్దిఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహాత్మ జ్యోతిభాపూలే బిసి గురుకులంలో జరిగే విద్యా దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలకొరకు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ పాఠశాల కళాశాలల ప్రగతినివేదికను నివేదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును ఇష్టపడి చదివి గురుకులానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో నందికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ రఘువీర్, మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి , సూపరింటెండెంట్ నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైద్రాబాద్ కేంద్రంగా మాదిగల ప్రభంజనం పాలకులకు చూపెడుతాం

### ఎస్సీ వర్గీకరణకు న్యాయమైన ముగింపు ఇవ్వాలి

### ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ





కేతేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల కన్నులు తెరిపించే విధంగా హైద్రాబాద్ కేంద్రంగా లక్షలాది మందితో మాదిగ జాతి ప్రభంజనాన్ని చూపెడతామని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఛలో హైద్రాబాద్ సన్నాహక సభ పందిరి రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అన్ని కులాలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో తగిన అవకాశాలు లభించి సామాజికన్యాయం అమలు జరుగుతుందని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులు పార్లమెంట్‌లో బిల్లు పెట్టిఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తే సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణ చేపట్టడం పక్కకు పెట్టిఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని వచ్చిన్నం చేసే పని పెట్టుకున్నారని అన్నారు.జాతి యావత్తు ఏకమై ఐక్యమత్యంతో ముందుకుసాగి వర్గీకరణ సాధించుకోవడానికి సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా జులైలో హైద్రాబాద్‌లో జరుగబోయే సభకు ప్రతి ఇంటినుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండజిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ, వంగూరి రామన్న మాదిగ, మేడి నాగరాజు మాదిగ, ఇనుపాముల గ్రామ అధ్యక్షులు మార్వడ సైదులు, అడ్వకేట్ కిన్నెర జానయ్య మాదిగ, మాచర్ల ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా నూతన వాహన ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:



మన నల్లగొండ పవన్ నెక్సా కారు షోరూమ్ నందు నూతన వాహనము మారుతీసుజుకి జిమ్నిను భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మన నల్లగొండ పరిసర ప్రాంత ప్రజలకు జిమ్ని కారును అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషంగా ఉందన్నారు. పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్రపవన్‌రెడ్డి మాట్లాడుతూ జిమ్ని 1.5లీటర్ ఫోర్ వీలర్ డ్రైవ్, ఆల్ గ్రిప్‌ప్రో,క్రూస్ కంట్రోల్,ఎల్ఈడి హెడ్ ల్యాంప్‌తో వాషర్, డ్యూయల్ టోన్ కలర్ ఆప్షన్‌తో మార్కెట్‌లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పవన్ మోటార్స్ కమర్షియల్ షోరూమ్ నందు సూపర్ క్యారీ వాహనంను కూడా ఎంపి చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నెక్సా షోరూమ్ మేనేజర్ రిషికేశ్‌రెడ్డి, పవన్‌మోటార్స్ బిహెచ్‌ఓ రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### ....ధనుంజయగౌడ్

చండూరు రూరల్,20జూన్,ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. మంగళవారం చండూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు ఉన్నవారికి 3లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఇంతవరకూ నెరవేర్చలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 3లక్షల రూపాయలు ఏమూలకు సరిపోవని, 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు,ఇండ్లు నిర్మించుకునే పేదలందరికీ 5లక్షల రూపాయలు, పట్టణ ప్రాంతాలవారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను , భూములను ప్రకృతివనాలు, క్రీడా స్థలాలపేరుతో తీసుకోవడం సరికాదని,పేదల స్థలాలను వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రజా సంఘాల, ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, బురకల అంజయ్య, జిల్లా వెంకన్న, ఈరటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై యువకుడు మృతి

### మూడు తాటిచెట్లు దగ్ధం

మాడ్గులపల్లి, జూన్ 19 ప్రభాతవార్త



పిడుగుపాటుకు గురై యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన కుసుకుంట్ల గోపి (19) గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. సాయంత్రం పడిన వర్షంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. గోపి మృతితో పాములపాడు గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత కెసిఆర్ సర్కార్‌ది

కేతేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత కెసిఆర్ సర్కార్‌ది అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నేడు విద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండలంలోని గుడివాడ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ. 20లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రశాంతమైన వాతావరణంలో, అహ్లాదకరమైన తరగతి గదులతోప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా మన సర్కార్ బడులు మెరుగులు దిద్దుకున్నాయని కొనియాడారు. మరికొన్ని పథకాలు రావడానికి కెసిఆర్ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ముమ్మాటికి కెసిఆర్ పాలనసే మనరాష్ట్రానికి దేశానికి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు.

## పిడుగు పడి మేకలు మరియు గొర్రె పొట్టేలు మృతి

గుర్రంపోడ్, జూన్ 20, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండలపరిధిలో గల ఉట్లపల్లి గ్రామంలో మంగళ వారం రోజున సాయంత్రం అక స్మాత్తుగా వచ్చిన గాలి వాన మరియు వర్షం వల్ల ఆ సమ యంలో అక్కడ మేకలను మేపుకుంటూ ఉన్నటువంటి రైతు జాల లింగయ్య వర్షానికి చెట్టు కిందికి మేకలు మరియు గొర్రె పొట్టేలు వెళ్ళాయి. ఆ సమయంలో పిడుగు పడి అక్కడ ఉన్నటువంటి నాలుగు పొట్టేలు, నాలుగు మేకలు మరణించాయి. అదృష్టం కొద్ది ఆ సమయంలో ఆరైతు ఆచెట్టు కొద్ది దూరంలో ఉన్నాడు. కండ్ల ముందే పిడుగు పడి గొర్రె పొట్టేలు మరియు మేకలు చనిపోవడం చూసి రైతు బాగోద్వేగానికి గురయ్యారు.

# బిజెపి విధానాలను వ్యతిరేకించే ప్రతి పక్షపార్టీలని ఏకతాటిపై రావాలి

**-23న బీహార్‌లో ప్రతిపక్షాల పార్టీల సమావేశం**

**-పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**

**మిర్యాలగూడక్రైం, జూన్ 20 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా ఎన్నికల సలహాలు జరుగుతున్నాయని, అన్ని పార్టీలు ఎన్నికల క్యాంపియన్లు చేస్తున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ 2024 మోడి మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం లౌకికవాదం కనుమరుగుతుందని, వాటిని రక్షించే వాళ్లు ఏకతాటిపైకి రావాలన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలని ఒక వేదికపైకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈనెల 23న బీహార్‌లో ప్రతిపక్షాల పార్టీల సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సిపిఎం హాజరువుతుందని, తెలంగాణ నుంచి కెసిఆర్ కూడా హాజరుకావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాజరవుతుందని, బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ఉంటే హాజరుపై అలోచించాలని కోరారు. మాకు కూడా కేరళలో కాంగ్రెస్‌ప్రధాన ప్రత్యర్థంగా ఉందని అయినప్పటికీ బిజెపిని ఓడించాలని లక్ష్యంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని చెప్పారు. త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశంలో మోదీ ప్రభుత్వం ప్రమాదకరమైన చట్టాలను తీసుకరాబోతుందన్నారు. ఢిల్లీలో తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక అర్డినెన్స్ అన్ని పార్టీలు ఖండించారని, ఫెడరల్ వ్యవస్థను బలపర్చాలని లక్ష్యం ఉన్న వారందరూ అర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని కోరారు. దీనిని



ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని అప్పుడే మరోసారి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పొడు భూములకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధీకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేస్, రైతు సంఘం జిల్లా అద్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సిబ్బందిని నిర్బంధించిన రైతులు



**మర్రిగూడ, జూన్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పీఎసిఎస్ సిబ్బందిని రైతులు మంగళవారం కార్యాలయంలో నిర్బంధించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో అన్యాయం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కి ్వంటాలుకు కెజిన్నర



తరుగు తీస్తామని ఏడు కిలోల వంతున తరుగు తీయడం పట్ల ఆందోళన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి రైతులను శాంతింపజేసేందుకు మండల పరిషత్ సమావేశ హాలులో రైతులతో మాట్లాడారు. తక్షణం న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఫోన్‌లో ఉన్నతాధికారులతో మాట్లాడారు. మర్రిగూడ తహసీల్దార్ పీఎసిఎస్ సిబ్బంది, చైర్మన్‌లతో మాట్లాడారు. అనంతరం రైతులు శాంతించి సంఘటనా స్థలం నుండి నిష్క్రమించారు.

# అక్రమార్కులకు అండగా చింతపల్లి ఎస్ఐ: బీజేపీ బజరంగ్ దళ్

**చింతపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు కొండమల్లేపల్లి సంత నుండి హైదరాబాద్‌కు గోవులను తరలిస్తున్న వాహనాలను ఆపి, మేము బజరంగ్ దళ్, బీజేపీ కార్యకర్తలమని వాహన దారులను బెదిరించి, వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తగు సాక్షాలతో ఆదివారం బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, బీజేపీ



నాయకులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఎటువంటి విచారణ చేయకుండా అక్రమార్కులకు అండగా నిలుస్తూ వారిపై కేసులు నమోదు చేయకుండా, చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారని బీజేపీ మండల బీజేపీ అద్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, విశ్వ హిందూ పరిషత్ మండల కన్వీనర్ గంట జగదీష్, బజరంగ్ దళ్ మండల కన్వీనర్ సోమారాజు, ప్రదీప్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్షణ చట్టాలను గోదారిలో కలపకుండా గోవులను కాబేలాలకు తరలిస్తున్న వారిపై బజరంగ్ దళ్, బీజేపీ నాయకులమని అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై, బజరంగ్ దళ్, బీజేపీ నాయకులమని అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా బజరంగ్ దళ్, బీజేపీ, విహెచ్‌పీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని జరిగే పరిణామాలకు ప్రభుత్వం పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఘాటుగా హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెల్లి మాను న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ మండల నాయకులు హైందవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డును అందుకున్న మక్త అనంతారం ప్రధానోపాధ్యాయులు



**బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త**

కెతెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా మండళవారం మక్త అనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రామరాజు అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డిల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డు అందుకోవడం పట్ల ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్‌లు అభినందించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రభాతవార్త, నల్లగొండ :** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన నాణ్యమైన అందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్కార్



బడులకు పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యనే ప్రభుత్వ పాఠశాలల పనితీరును ప్రతిబింబిం పజేస్తుందన్నారు. 2014కు పూర్వం విద్యార్థుల డ్రాపౌట్స్ పెరిగి అంశాన్ని ప్రైవేట్ పాఠశాలలకున్న డిమాండ్‌ను ఆయన ప్రస్తావించారు. అటువంటి దుస్థితి నుండి ప్రభుత్వం పాఠశాలలోనే క్వాలిటీ, కా ్వలిఫికేషన్లు ఉన్నాయన్న అంశాన్ని తల్లిదండ్రులు గుర్తించడమే ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగంలో సాధించిన మార్పుకు సంకేతమన్నారు. అటువంటి విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు సిబ్బంది విరివిగా కృఆషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సర్కారు చదువు అంటేనే విముఖత చూపించిన దుస్థితి నుండి సర్కారు చదువులకై పోటీలు పడుతున్న మార్పును యావత్ తెలంగాణ సమాజం గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, ఎంసి కోటిరెడ్డి, కార్పోరేషన్ చైర్మన్లు రామచంద్రనాయక్, దూదిమెట్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో పలు హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధాకారుల మెరుపు దాడులు



**చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త :** చౌటుప్పల్ మండలం విజయవాడ-హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఉన్న పలు హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డా॥ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అపరిశుభ్రంగా ఉన్నవాటిని గమనించి శుభ్రంగా ఉంచాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా హోటల్స్ నుంచి పలు ఆహార శ్యాంపిల్స్‌ను సేకరించారు. హైద్రాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టు వచ్చిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేశంలోనే విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత మన రాష్ట్రం

## -ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల తరగతి గదులలో ఉండాల్సిన అన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాదినోత్సవ కార్యక్రమం స్థానిక ఏ.కే.ప్యాలెస్‌లో పెద్ద ఎత్తున నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సారధ్యంలో అని రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని, అలాగే విద్యారంగంలో కూడా మొదటి స్థానానికి చేరుకుంటున్నట్లు తెలిపారు. తరగతి గదులలో ఉండాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతున్నదని, విద్యారంగానికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను తమ పిల్లలుగానే భావించి బోధన చేస్తున్నారని, ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెస్తున్నారని, అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు బాగా చదువుకోవాలనే తపనతో వారి భవిష్యత్తుకు అన్ని విధాల అండగా ఉండాలని, తమ పిల్లలతో ప్రతి రోజు రెండు గంటలైన గడపాలని, పిల్లలను సరైన దారిలో పెట్టే అవకాశం తల్లిదండ్రులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ విద్యార్థులను, అలాగే మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను అవార్డులు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. తొలిమెట్టు కార్యక్రమంలో అభ్యసనా పరికరాల ఎగ్జిబిషన్‌ను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా గ్రంధాలయం సంస్థ అద్యక్షులు అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహన అధికారి సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీపీలు నిర్మల, సుశీల, సుధాకర్ గౌడ్, జెడ్పిటిసిలు బీరు మల్లయ్య, అనురాధ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.









# మేనిఫెస్టో పెట్టిన ప్రతి అంశంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

-ప్రజలకు ఏం చేశారని దశాబ్ది ఉత్సవాలు

-పోచంపల్లి చెరువును ట్యాంక్ బండ్ చేస్తానన్నారు ఏమైంది చేశారా ..

-ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి కాదా ..

-ఓటమి భయంతోనే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రజల వద్దకు

-యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : మేనిఫెస్టో పెట్టిన ప్రతి అంశంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని యాదాద్ర ఇజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోచంపల్లి టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన రైతుకు రుణమాఫీ ఎందుకు జరగలేదు. పేదోడికి ఇల్లు ఎందుకు ఇవ్వలేరు. పూర్తి స్థాయిలో ఆరోగ్యశ్రీ ఎందుకు జరగలేదు. ఉచిత విద్యఎందుకు జరగలేదు. దళిత ముఖ్యమంత్రి లేడు, దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదని, మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశం లేదు .. జరగలేదు ఏమి చేయకుండానే దశాబ్ది ఉత్సవాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పోచంపల్లి చెరువును ట్యాంకు మార్చారా .. మారుస్తున్నారు ఏమైందని ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని ప్రశ్నించారు. చిన్న చిన్న అభివృద్ధి పనులకు పైళ్ళ శేఖర్‌రెడ్డి వచ్చి ఏదో అభివృద్ధి చేస్తున్నానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. పోచంపల్లి చెరువును ఎండబెట్టి చెరువులో ఉన్న మట్టిని అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. జూలూరు ముక్తాపూర్‌లో కూడా చెరువులో ఉన్న మట్టిని అమ్ముకున్నారని పెద్ద ఎత్తున మట్టి పాపియ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా పోచంపల్లిలో మున్సిపల్ పాలకవర్గం శ్రీ మిత్రటౌన్ షిప్ వెంచర్‌లో భూ కబ్జా జరిగితే ఎమ్మెల్యే పైళ్ళ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పాలకవర్గం మున్సిపల్ కమీషనర్‌పై చర్యలు తీసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. బీబీ నగర్ ఏమ్స్ పూర్తి కాకపోవడంతో పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులలో చూపించుకుని అప్పుల పాలవుతున్నారని కనీసం పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇది కూడా కనిపించడం లేదా అన్నారు. ఓటమి భయంతోనే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రజల వద్దకు వస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు నటిస్తున్నారని అన్నారు. శేఖర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ



**చిట్యాల రూరల్, జూన్ 20 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన సదుపాయం అందుబాటులో ఉన్నాయని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బుగ్గోజు రామలింగచారి అన్నారు. తెలంగణ రాష్ట ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ కార్యక్రమం మండలంలోని పెద్దకాపర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఆవుల మంజుల జానయ్య, వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఏర్పుల సైదులు, ఉపాధ్యాయులు శకుంతల, లచ్చిరెడ్డి, విజయలక్ష్మి, జ్ఞానేశ్వరాచారి, లుకేందర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి,కైలాసం, రోజా, సిబ్బంది పంతంగి వెంకటేశం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



**చిట్యాల రూరల్, జూన్ 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించి కార్పొరేట్‌కు ధీటుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం విద్యా దినోత్సవం స ందర్భంగా మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వట్టిమర్తిలో ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలను ఆయన ప్రారంభించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ గదిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత కెసిఆర్ సర్కారు అని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు విద్యా వ్యవస్థను పట్టించుకోలేదన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, రాగిజావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశంగౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపీవో కూకుట్ల నర్సింహ, ఎంపీవో పద్మ, డీఈఈ విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలి






## -కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి, ప్రభాతవార్త : చదువుతో పాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు సమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో పదికిపది జీపీఏ మార్కులు సాధించిన 39 మంది విద్యార్థులు ఉండగా వారిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మెమోంటోలు సర్టిఫికేట్లు బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. 10వ తరగతి పరీక్షలలో పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులలో 32 మంది బాలికలు ఉండగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, వాటిని సాధించేలా పరిశ్రమించాలని, లక్ష్యసాధనలో అలసత్వం, అశ్రద్ధ విడనాడాలని, చదువుతో పాటు క్రీడలు సామాజిక సేవల పట్ల స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టూడెంట్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాల కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్‌లు అంజయ్య, హమీద్, రాంబాయి, శ్రీనివాసరెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులు మశ్చేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ పేరుతో పేదలను మోసం చేస్తున్న బీర్ల ఐలయ్య: చైర్మన్

**ఆలేరు, జూన్ 20, ప్రభాతవార్త:**
ప్రజాసేవ పేరుతో నిరుపేదలను అంబులెన్స్‌ల పేరుతో బీర్ల ఐలయ్య మోసం చేస్తున్నారని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐలయ్య అనే వ్యక్తి కార్పొరేట్ హాస్పిటల్‌కు కొమ్ముకాస్తూ బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారిని సంప్రదించిన రోగులను ప్రైవేట్ హాస్పిటల్ పంపించి హాస్పిటల్ నుండి 20శాతం కమిషన్ తీసుకొని ఆలేరు నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని, సోషల్ మీడియాలో వాయిస్ రికార్డింగ్ ద్వారా బీర్ల ఐలయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో పార్మసిస్ట్ విధులు నిర్వహించిన చిమ్మి శివకుమార్ సోషల్ మీడియా చెక్కర్లు కొడుతూ అక్రమాలను ప్రశ్నించిన ప్రభుత్వ హాస్పిటల్‌లో పార్మసిగాని చిమ్మి శివకుమార్‌పైన అక్రమ కేసులు, పెట్టి ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేసి, బెదిరింపులకు గురి చేస్తున్నారని బీర్ల ఐలయ్య బెదిరింపులకు, తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని తొందర్లోనే అంతేకాకుండా నిరుపేదల ప్రజలకు



జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన కర్రె వెంకటయ్య సభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం స్థాయికి మించి మాట్లాడడం వారి ఒంటెద్దు పోకడలకు నిదర్శనం అని వారు అన్నారు. నిన్ను రానున్న రోజుల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పి నిన్ను బొందపెట్టే రోజులు తొందరలోనే ఉన్నాయని మరో మారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, బొడపట్ల రాజు, బోడ మహేస్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఘనస్వాగతం పలికిన కేతేపల్లి నాయకులు

**కేతేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:**
సిఎల్పీనాయకుడు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల సమీద చేస్తున్న పాదయాత్ర కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామానికి చేరుకున్నది. ఈ కార్యక్రమం భాగంగా భట్టి విక్రమార్క అక్కడి ప్రజల కష్టన ష్టాలను అడిగి తెలుసుకున్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్కతోపాటు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొన్నారు. వచ్చే ప్రభుత్వం మనదే అప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట పరిహారాలు, రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమోదిస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కేతేపల్లి మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో పాదయాత్రలో ఎమ్మెల్యే పొందెం వీరయ్య, భద్రాచల ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కేతేపల్లి మండల ఎంపిపి శేఖర్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బొల్లా వెంకట్‌రెడ్డి, నకిరేకల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, టిపిసిసి



ముస్లిం సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, కంపసాటి శ్రీను, జటంగి వెంకట్, నర్సింహ్మా, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వె ంకటరెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పురప్రముఖులను సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణను దేశంలోనే అదు ్భత ంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, జిట్టా బొ ందయ్య, జిట్టా చంద్రకాంత్, సంత్‌సింగ్, ఎస్ఎంసి సభ్యులు నీలం మహేశ్వరి, రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ మౌళిక వసతులపై కనబర్చాలి

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం జరుపుకున్నారు కానీ ఈ ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ మౌళిక వసతులపై చూపెట్టడం లేదని బిఎస్పీ మండల అధ ్యక్షుడు గ్యార శేఖర్ విమర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రానికి అధిక బిల్లుల నెపంతో కరెంట్ కనెక్షన్ తీసివేయించారని విమర్శించారు. తక్షణమే పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా నరసింహ, సిపిఐ నాయకులు ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కను కలిసిన నాయకులు

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**



సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గంలో కొనసాగుతుంది. మంగళవారం చిట్యాలకు చెందిన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల ఆదిమల్లయ్యలు భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలో, నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## నాయిబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ. 6 వేల కోట్లు కేటాయించాలి

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**



నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. 6 వేల కోట్లు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం నాయిబ్రాహ్మణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించాలని, సంగీత కళాకారులకు, నాయిబ్రాహ్మణులకు రూ. 10 లక్షలు సబ్సిడీతో ఇవ్వాలని, నాయిబ్రాహ్మణులను లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో చేర్చాలని, ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమరాజు వెంకటేష్, ప్రజ్ఞాపురం రాము, అమరుజు శ్రీరాములు, వావిళ్ల కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలంమెట్ల సత్తయ్య, ప్రజ్ఞాపురం శివకృష్ణ, మునుగోటి మహేష్, రాచకొండ సైదులు, నాగయ్య, జగతయ్య, దాసు, మధు, నరసింహ పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో విద్యారంగం: ఎమ్మెల్యే సునీత

**ఆలేరు, జూన్ 20, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక సీఎం కేసీఆర్ సారథ్యంలోని బారాస ప్రభుత్వ పాలనలో విద్యా రంగం ప్రగతి పథంలో పయనిస్తోందని, ప్రభుత్వ పాఠశాలలు సమూల మార్పులకు నోచుకున్నాయని ఎమ్మెల్యే గొంగిడి సునీత చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మంగళవారం ఆలేరు మండల శారాజీపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో జరిగిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాలలో పూరిత స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో దేవాలయాలుగా కన్పిస్తున్నాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను సత్వరం పూర్తి చేయించేలా ఎస్ఎంసీలు, సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. మండలంలోని కొలనుపాక టంగుటూరు పాఠశాలల్లోనూ పండుగ వాతావరణంలో విద్యా దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి కొలనుపాకలో విద్యార్థులు బోనాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి బండ పద్మ, డీఆర్డీఓ నాగిరెడ్డి, పీఆరేఈ హేమంత్‌కుమార్, ఎంఈఓ కృష్ణ, హెచ్ఎలు జ్యోతిరాజ్, ఎ. లక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ ఆర్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జానారెడ్డి జన్మదిన వేడుకలు

**త్రిపురారం,20జూన్,ప్రభాతవార్త:**
మాజిహోంమంత్రి, సీఎల్పీ మాజి నేత,ఏఐసిసి సభ్యులు కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణి చేశారు.అనంతరం జెడ్పీటిసి దనావత్ భారతితో కలిసి బ్లాక్ కాంగ్రెస్ నాయకుల ధనావత్ బాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ సమకాలీన రాజకీయాలలో ఆదర్శవంతమైన రాజకీయవేత్తగా నేటితరం యువత, యువ నాయకత్వం,నాయకులు మచ్చలేని ఆయన రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గట్టు యాదగిరి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, అమరేందర్‌రెడ్డి, ధనావత్ పద్మ, అనుముల వెంకట్‌రెడ్డి, పిబి శ్రీనివాస్, పోలగాని సైదులు గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిబి రవి, యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్, చిలుముల శ్రీను, కూరపాటి సైదులు, కృష్ణ, గుండెబోయిన వేణు, రవి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని 6వ వార్డుకు చెందిన హమాలీ కార్మికుడు చొప్పరి ఐలయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్యయాదవ్ పరామరి ్శంచి ఆర్థిక సహాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు యేళ్ల చంద్రశేఖర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు చెర్కుపల్లి శ్రీశైలం, పావిరాల మల్లేష్, ముక్కాముల రమణ, నక్కబోయిన రాము, ఆవుల సతీష్, మిర్యాల గణేష్, మేడబోయిన సైదులు, దయ్యాల శ్రీకాంత్, మంటిపల్లి జయమ్మ, తోటకూర ఎల్లమ్మ, ఇస్తారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త**
ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయవంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ పిలుపునిచ్చారు. యోగాను నిత్యజీవితంలో ఒక భాగంగా మల్చుకోవాలని, యోగా ద్వారా మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.

# బడుల బలోపేతానికి సిఎం కృషి : ఎమ్మేల్యే గాదరి కిషోర్‌కుమార్

*శాలిగౌరారం 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత సిఎం కెసిఆర్ సర్కార్‌దేనని తుంగతుర్తి ఎమ్మేల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తెలంగాంణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సిఎం కెసిఆర్ పాలనలో పండుగలాగా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన తరగతి గదులతో ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా మన సర్కారు బడులు మెరుగులు దిద్దుకున్నాయని కొనియాడారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. అనంతరం రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీభాయి వేషాలలో నటించిన విద్యార్థులకు ఎమ్మేల్యే తన వంతు ప్రోత్సాహంగా ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పిటిసి ఎర్ర రణీల, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్వి, శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ, శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగయ్య, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాగిణి, నాయకులు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, కట్ట వెంకటరెడ్డి, నూకల కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

*శాలిగౌరారం 20 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని తుంగతుర్తి ఎమ్మేల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి శంకుస్థాపనలు చేశారు. మండల కేంద్రంలో రూ.3 కోట్ల 2 లక్షలతో శాలిగౌరారం నుండి మాదారం కలాన్ వరకు, తక్కెలపహాడ్ నుండి మనిమద్దె వరకు రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ భవనం, గోదాం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం మాదారం గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మేల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మేల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పిటిసి ఎర్ర రణీల, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్వి, పిఎసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ, శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, చామల మహేందర్‌రెడ్డి, నూకల కిరణ్ యాదవ్, చంద్రమౌళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ర్యాలీ జెండా ఆవిష్కరణ

## ఉత్తమ తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం

*పెన్‌పహాడ్, జూన్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రాములు ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిగిన విద్యార్థులు చలిగంటి యూనికే తల్లిదండ్రులు చలిగంటి స్వప్న పుల్లారావులను అదేవిధంగా రణపంగ శాన్విత బాలాశ్రీ తల్లిదండ్రులు రణపంగ పద్మ వెంకటేశ్వర్లను మామిడి హైయతి, మామిడి భవ్యశ్రీ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ రణపంగ నర్సయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని విద్యాతోనే అన్ని రంగాల్లో ఎదుగుదల ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఇందన శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతిర్మయి సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్, పంచాయితీ కార్యదర్శి దారావత్ రమేష్‌నాయక్, పీల్డ్ అసిస్టెంట్ నిర్మల, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రాగి మల్ట్, దుస్తుల పంపిణీ

*పెన్‌పహాడ్, జూన్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తెలంగాణ విద్యా దినోత్సవాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పీటీ మామిడి అనిత అంజయ్య, మండల విద్యాదికారి నకరికంటి రవి, ప్రధానోపాద్యాయులు ఎం వెంకన్న, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థి విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పోర్టీ ఫైడ్ రాగి జావా అల్పాహారంగా విద్యార్థులకు అందించే కార్యక్రమం, మన ఊరు మన బడి కింద పాఠశాలకు మంజూరైన డిజిటల్ బోర్డ్స్, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపినీ, ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమాలను మండల జెడ్‌పీటీసీ అనిత అంజయ్య ప్రారంభించారు. అనంతరం గత విద్యా సంవత్సరం పదవ తరగతి పలితాల్లో ప్రదమ, ద్వితీయ, స్థానాలు సాదించిన విద్యార్థులు బొల్క సౌజన్య, బూక్య నందిని లను సన్మానించారు. విద్యా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ రవి, ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యా దినోత్సవం

*జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్‌చ, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ప్రదానోపాధ్యాయులు తబిత, సుధాకర్, ఉపాధ్యాయులు సైదులు, సుగుణ, ఇందిరా, వెంకటేశ్వర్లు, మంజుల, మధుసుదన్‌రావు, ఉమా, వి.ఇందిరా, వెంకట్‌రెడ్డి, సోమయ్య, యాదగిరి, సంపత్, మంజుల, ప్రసన్న, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, లింగస్వామి, సందీప్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేత

*ఆత్మకూర్ఎస్, జూన్ 20, ప్రభాతవార్త:*



గర్భిణీ స్త్రీలకు ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా ఆత్మకూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ న్యూట్రిషన్ కిట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కిట్ల యొక్క ముఖ్య ఉద్దేశం మాతా, శిశు సంరక్షణ, ఆరోగ్యవంతంగా ఉండడం కోసం ఇట్టి కార్యక్రమాల్లో జిల్లా ఉప వైద్యాదికారి డాక్టర్ హర్షవర్దన్ స్థానిక మండల వైద్యాదికారి రాజ్‌కుమార్ డాక్టర్ మౌనిక సిహెచ్ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ రంగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైలు ఢీకొని మృతి

*ఆలేరు, జూన్ 20, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణానికి చెందిన లక్కాకుల లక్ష్మీనారాయణ(51) మంగళవారం రైలు డీకొట్టిన సంఘటనలో మృతి చెందారు. బువనగిరి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలేరులోని పెద్దమ్మవాడకు చెందిన లక్ష్మీనారాయణ పాత రైల్వే గేట్ ప్రాంతంలో కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఎప్పటి లాగానే మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో దుకాణం వద్దకు కాలినడకన వెళ్తున్నాడు. రైల్వే స్టేషన్ యార్డు సమీపంలో కి.మీ 362/7/9 వద్ద పట్టాలు దాటుతుండగా సికింద్రాబాద్ వైపు వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు డీకొట్టింది దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటన విషయమై కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



# ఈదురు గాలులకు నాన బీభత్సం

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 20:*



అనుముల మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురుగాలలతో కూడిన వర్షం నాన బీభత్సవం సృష్టించింది. వాతావరణం ఒక్క సారిగా మార్పు రావడంతో ఈదురుగాలితో కూడిన వర్షం పడింది. దీంతో అనుముల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గునుకుల శంకర్, పశిక సత్యం, తుమ్మురుగోటి వెంకన్న ఇండ్ల పైకప్పులు ఎగిరిపోగా, గుర్రం సునీతకు చెందిన ఇంటి గోడలు కూలిపోయాయి. దీంతో వారికి అపార నష్టం వాటిల్లింది. అదే విధంగా అనుముల ద్వారాక నగర్ గాయత్రి మిల్ వద్ద 11 కెవీ వైర్ తెగి సుమారు 5, 6 గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

# రైతు వేదికల నిర్వహణకు నిధులేవీ ...?

## -పట్టించుకోని అధికార యంత్రాంగం

*గుండాల, ప్రభాతవార్త :*

పంటల సాగు, వ్యవసాయంలో కొత్త విత్తనాలు, అధికారులు సూచనలు తెలుసుకునేందుకు వీలుగా అన్ని జిల్లాలో రైతు వేదికలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయ క్లస్టర్‌ల వారీగా వీటిని నిర్మించింది. వ్యవసాయ శాఖతో పాటు చేసింది. కానీ వాటి నిర్వహణకు నిధులు సకాలంలో కేటాయించడం లేదు. రైతు వేదికల నిర్వహణకు ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయకపోవడంతో ఏఈవోలు ఇబ్బంది పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల పరిధిలో 92 క్లస్టర్‌లను ఏర్పాటు చేసి అందుకు అవసరమైన రైతు వేదికలను రూ.22లక్షల చొప్పున నిర్మించారు. పరిశుభ్రత, కాపాలాదారు రూ.3వేలు, విక్షణ కార్యక్రమాల ఖర్చు రూ.2,500లు, స్టేషనరీ జిరాక్స్ రూ.1000, విద్యుత్ ఛార్జీలకు రూ.1000, నిర్వహణ మరమ్మత్తులకు రూ.1000, త్రాగునీటికి రూ.500 చొప్పున ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. కొందరు సొంత డబ్బులు నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం వనాకాలం పంట సీజన్ దృష్టిలో పెట్టుకుని నిదులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. శిక్షణ కార్యక్రమాలు - సమావేశాలు వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా వేదికలో వసతి కల్పించారు. ప్రత్యేకంగా ఫర్నిచర్ కూడా సమకూర్చారు. శిక్షణ కార్యక్రమాలకు అవసరమైన కుర్చీలు, మైకు వంటివి ఏర్పాటు చేశారు. సీజన్‌ల వారీగా పంటల సాగుపై అవసరమైన వారికి సలహాలు, సూచనలు ఇస్తుంటారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ, రైతు సమావేశాలు నిర్వహించారు. వీటిని ఇతర శాఖలు కూడా వినియోగించుకుంటున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే గ్రామాలో మినీ వేడుక మందిరంగా కూడా ఉపయోగపడుతుంది. తొమ్మిది నెలలుగా ఉమ్మడి జిల్లాలో 322 రైతు వేదికలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన నిధులకు తోడు కొన్ని చోట్ల రైతులు తోడ్పాటుతో మరిన్ని సౌకర్యాలు కల్పించారు. వీటి నిర్వహణకు ప్రతి నెల రూ.9వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 2022 ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు ఐదు నెలలకు రూ.45వేలు నిధులను మాత్రమే విడుదల చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు నయా పైసా రాకపోగా 9 నెలల నుండి అదికారులు నానావస్థలు పడుతున్నారు.

# బీసీ రుణాల ధరఖాస్తు గడువును పొడిగించాలి

*గుండాల, ప్రభాతవార్త :*

బీసీ రుణాల ధరఖాస్తు గడువును మరికొంత సమయాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసిల్దార్ దాస శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అది సాయన్న మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రుణాల ధరఖాస్తు గడువును పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు చెందిన 15 కులాలకు ప్రభుత్వం అందించే రాయితీలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, ధరఖాస్తు గడువును పొడిగించాలన్నారు. రెండు రోజులు మీ సేవా సర్వర్ డౌన్ కావడం వలన కులం, ఆదాయ సర్టిఫికేట్లు పొందలేక ప్రజలు నానా



ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు స్వామి, చంద్రయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21న వ్యకాస జిల్లా సదస్సును విజయవంతం చేయండి

## -వ్యకాస జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి

*మోత్కూరు, ప్రభాతవార్త :*

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు అమరుడు వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జూన్ 21న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూమి సామాజిక గౌరవం అనే అంశంపై నిర్వహించే జిల్లా సదస్సుకు క్యాకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కోరారు. మంగళవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వేముల మహేందర్ సామాన్యమైన నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన అతి చిన్న వయస్సులోనే వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాల పట్ల ఆకర్షితుడై అనేక ప్రజా ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ కూలిరేట్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని పోరాడారని కొనియాడారు వలిగొండ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా మండల, జిల్లా వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అనేక భూ పోరాటాల్లో పాల్గొన్నారని స్మరించుకున్నారు. ఆయన ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని జూన్ 21న



భువనగిరిలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో జరుగుతున్న భూమి సామాజిక గౌరవం అనే అంశంపై జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుండి వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు సానుభూతి పరులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మోత్కూరు మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, చంద్రయ్య, పాల్గొన్నారు.

## రఘునాథపురంలో విద్యా దినోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, డిజిటల్ తరగతి గదులను ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ముందుగా విద్యార్థులందరికి దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల సంఖ్యను మూడు రేట్లు పెంచడమే కాకుండా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యాన్ని ఉచిత పంపిణీ చేయడం జరుగుతుందని, మన ఊరు మన బడి కార్యక్రమం కింద ఈ రాష్ట్రంలో మొదటి విడతగా దాదాపు తొమ్మిదివేల పాఠశాలలను ఎంపిక చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఉచిత రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని కూడా అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా రఘునాథపురం పాఠశాల స్థల దాత, ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన సంగిశెట్టి రవికుమార్ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, గ్రామసర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గుర్రం సతీష్, రేణిగుంట సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డ, జాల సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, రాజాపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ సందుల భాస్కర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, సోమారం వెంకన్న, ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు, కటకం వెంకటేశం, భోగరాజు, కటకం స్వామి, నల్ల అశోక్, చెన్న నరసింహారావు, మిట్ట కార్తీక్ గౌడ్, మార్క శివ గౌడ్, తుంగ అక్షయ్, కటకం పృధ్వీ, గంధమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సొసైటీ ఉత్పత్తిదారుల చైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ పాల సంఘం సొసైటీ చైర్మన్‌గా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాల ఉత్ప త్తిదారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆయనను ఘనంగా సన్మానించారు. నూతన డైరెక్టర్‌గా బరిగే ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు రామగుని వెంకటేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజల్‌గౌడ్, నాయకులు గుడిపాటి అమరసింహారెడ్డి, గుడిపాటి కరుణాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు జేరుపోతుల నరేందర్, అచ్చయ్య, దూప్ సింగ్, సిద్దులు, శ్రీనివాసులు, గుండా ఆంజనేయులు, బాల నరసయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

*భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



భూధాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోకి ముక్తపుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్య దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు విద్య సంవత్సరం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ దారెడ్డి మల్లారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కుక్కలి మహేష్, సింగిల్‌విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు కొండమడుగు రోషన్, దొరగాళ్ల బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా దినోత్సవ వేడుకలు

*వలిగొండ ప్రభాతవార్త:*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చెయడం జరిగింది. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్, రాగి జావా పంపిణీ చేశారు. మండలంలోని సంగెం గ్రామంలో వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమా బాలనర్సింహ, ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

త్రిపురారం,20జూన్,ప్రభాతవార్త:

దేశ సమగ్రత సమగ్రాభివృద్ధికి దోహదం చేసే విద్యను పేద మద్యతరగతివారికి ఉచింతంగా అందించే ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన విద్యాదినోత్స కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పలు విద్యాసంస్థలను మామిడితోరనాలు, పూలతో అలంకరించి బతుకమ్మలతో కోలాహలంగా పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో మొక్కలు నాటి అట,పాటలు,ర్యాలీలు,దేశ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన,వకృత్వ పోటీలలో పాల్గొని ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పిటిసి ధనావత్ భారతి సర్పంచ్ నామ రాజుతో కలిసి విద్యార్థులకు ఉచింతంగా పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు.కంపసాగర్ ఆదర్శ పాఠశాలలోఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఎంపిడివో అలివేలు మంగమ్మ ,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, స్థానిక సర్పంచ్ దాసరి అడవయ్యతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంలో పలు సంస్కరణలతో పాటు సమూల మార్పులు చేసి దాతల సహకారం, ప్రజా భాగస్వామ్యంతో నాణ్యమైన మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అన్ని వర్గాలకు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేందుకు అందరూ సహకరించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు , కల్పన కొరకు మన ఊరు మనబడి కార్యక్రమంతోపాటు సాంకేతికను విస్తరించి కార్పోరేట్ స్థాయిలో డిజిటల్ తరగతి గదులు, విద్యాబోధన, 1001 గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. సుశిక్షితులైన ఉపాద్యాయులతో ఉచిత విద్య,యూనిఫాం,సన్నభియంతో మద్యాహ్న భోజన పథకం,పౌష్టికాహారం కొరకు రాగిజావ అందిస్తుందన్నారు.అనంతరం వారిని ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, ప్రధానోపాద్యాయులు లావూరి వెంకన్న నాయక్, ఉపాద్యాయులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా మండలంలోని పలు పాఠశాలల్లో, అంగాన్వాడీ కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# విద్యతోనే వికాసం : ఎంపిపి

నాగారం 20 ప్రభాతవార్త

విద్యతోనే వికాసం కలుగుతుందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిజిటల్ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేసి లైబ్రరీ ప్రారంభించి రాగి జావా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడు మాత్రమే జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, జడ్పిహెచ్ఎస్ ప్రదానోపాధ్యాయులు వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు



మల్లయ్య, పాఠశాల చైర్మెన్లు నవనీత, చిప్పలపల్లి మల్లేష్, నాయకులు సోమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విప్లవాత్మక మార్పులు

చింతపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:

మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో ప్రభుత్వ బడులలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఆడపాల వాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మంగళవారం విద్యా దినోత్సవం వేడుకలను ఆమె ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా పాఠశాలకి మానవ వనరులు, బౌతిక వనరులు ప్రభుత్వం సమకూర్చినందున అత్యంత ఆకర్షణీయంగా పాఠశాల ఉన్నందున పాఠశాలలో అత్యదిక ఎన్రోల్మెంట్ సాధించవలసిందిగా కోరారు. పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 2022/23 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యుర్థులకు



మెమెంటోలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీమతి, కుంబం శ్వేతా శ్రీశైలం, ఎస్ఎంసీ చైర్మన్ గౌసియా, ఎస్ఎంసీ సభ్యులు ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు తల్లిదండ్రులు గ్రామ ప్దెలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తీదేడులో ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

చింతపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వంగా పెద్దన్న ఆధ్వర్యంలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రామానికి గ్రామ ఉపసర్పంచ్ దరణీపతి రమణారావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గుణమోని శ్రీనివాస్, గ్రామప్దెలు, మద్రు పాండురంగారావు, ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారానే మంచి విద్య అందుతుందన్నారు. అనంతరం గ్రామపెద్దలు, పాండురంగారావు పాఠశాల అభివృద్ధికి, అవసరాల కల్పనకు పదివేల రూ, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు డి. పద్మాచారి, జెల్లా మదు, వై. శ్రీరాములు, కె. ప్రవీణ్, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డు అదుపు లేకుండా ఫీజుల దోపిడీ

దేవరకొండ, జూన్ 20, ప్రభాతవార్త:



దేవరకొండలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు దోపిడీకి అడ్డు అదుపే లేకుండా వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం నాయకులు నేనావత్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఎన్ఎస్‌యుఐ ఆద్వర్యంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. తలిదండ్రులు ఎంతో కష్టపడి సంపాదించిందంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పాడాల్సి వస్తుందని పేర్కొన్నారు. కొంతమంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల తీరు మార్చుకోకపోతే ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు రమేస్, మురళి, జవహార్, రాజు, అబ్దుల్లా, శేఖర్, మహేష్, శివ పాల్గొన్నారు.

# దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం,20జూన్,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు అవసరమైన వస్తులు దాతలు అందజేయడం అభినందనీయం అని కంపసాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవంలో భాగంగా మంగళవారంస్థానిక పాఠశాలలో నిర్వహించిన విద్యాదినోత్సవం కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలోని బుసిరెడ్డి ఫౌండేషన్ దాదృత్వంతో విద్యార్థులకు స్నాక్స్,మజ్జిగ ప్యాకెట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద మద్యతరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయినీ,ఉపాద్యాయులు ఆది చిన్న బాలయ్య,రవి,సైదులు, విజయ, వీరశేఖర్, శైలజ,లింగయ్య, ఎంఈ చిరంజీవి, గోర్ల అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తు గడువును పెంచాలి

చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన కులాలకు ఆర్థిక ప్రోత్సాహం కింద కుటుంబానికి లక్ష రూపాయలు పథకానికి ధరఖాస్తు గడువును పెంచాలని చేనేత వృత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు అవిశెట్టి శంకరయ్య తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమకూరుస్తున్న నూతన పథకాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జూన్ 20లోపు ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం నిరక్షరాస్యులైన బిసి కులాలు ధరఖాస్తు చేసుకోవడానికి సమయం తక్కువ ఉండడంతో ధరఖాస్తు చేసుకోలేకపోయారని ధరఖాస్తు గడువును మరో నెల రోజుల పాటు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు పెద్దులు, అక్కెనపల్లి నాగయ్య, రూపని శ్రీను, రూపని లక్ష్మణ్, అర్జున్, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ట్రాఫిక్ సిఐ నాగమల్లు

నూతనకల్ 20 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నూతనకల్ మండల కేంద్రానికి చెందిన నామాల అంజి నిమ్స్ హాస్పటల్లో చికిత్స జరుగుతుండగా విషయాన్ని మిత్రుల ద్వారా తెలుసుకున్న ట్రాఫిక్ ఇన్స్‌ఫెక్టర్ అంజపల్లి నాగమల్లు వెంటనే హాస్పటల్‌కు వెల్లి వాళ్ల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ.10 వేల ఆర్థికసాయం చేసి మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్‌తో మాట్లాడడం జరిగింది.

# భూధాన్‌పోచంపల్లి పట్టణంలో డీసీసీ అధ్యక్షులు కుంభం విస్తృత పర్యటన

## -పలు కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంగళవారం భూధాన్‌పోచంపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. 7వ వార్డులో కందె శ్రీనివాస్ ఇటీవల పక్షవాతం వచ్చి కాళ్ళు, చేతులు పడిపోయి ఇబ్బంది పడుతున్న వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల యాక్సిడెంట్‌కు గురైన పోచంపల్లి 5వ వార్డుకు చెందిన సీత వసంతను పరామర్శించి ఆర్థిక చేశారు. 4వ వార్డుకు చెందిన బుర్రు మైసయ్య పక్షవాతంతో బాధపడుతున్న వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని చేశారు. ఇందిరానగర్‌లో ఇటీవల భార్య చనిపోయిన పోతగళ్ళ శ్రీనును పరామర్శించి వారి పిల్లలకు ఆర్థిక సహాయం అందించారు. ఆక్సిడెంట్ అయ్యి చెయ్యి విరిగిన పెదల ముత్యాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యానికి గురైన యాట క్రిష్టమ్మని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. జోగ్రీగల రాకేష్ హార్ట్ ఆపరేషన్ అయ్యి ఇంటికి వచ్చిన వారిని కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. చేరాల పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్ అయ్యి కోమాలోకి పోయి వచ్చిన వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.



క్యాన్సర్‌తో బాధపడుతున్న వల్లందాసు గోవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మాదవనగర్ ఆక్సిడెంట్‌కు గురి అయ్యి చెయ్యి విరిగిన బోగకుమార్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో ఆలేరులో బీజేపీ గెలవడం ఖాయం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికల్లో ఆలేరులో బీజేపీ గెలవడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కార్యవర్గ సభ్యులు సమావేశం మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రతి బిజెపి కార్యకర్త భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకి తెలియజేయాలని అని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ఆలేరు గడ్డపైన ఎగిరేది కాషాయ జెండానే అని, తెలంగాణ మొత్తం కాషాయమయం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి దొంకెన్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, ధ్యానబోయిన సత్యనారాయణ, ఎడమల్ల ఆంజనేయులు, బోల్లు నర్సింహులు, గిరిజన మోర్చ రమేష్ నాయక్, శత్రు నాయక్, ర్యాకల రమేష్, పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేశ్ యాదవ్, మండల పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు, వివిధ మోర్చల అధ్యక్షులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి డిగ్రీ కళాశాలలో నూతన ఇంటర్నెషిప్ డిగ్రీ కోర్సుల ప్రారంభం

*భువనగిరి ప్రభాతవార్త:*

2023-24 విద్యా సంవత్సరానికి ఉన్నత విద్య మండలి చదువుతోపాటు ఇంటర్ షిప్ ద్వారా నెలకు పదివేలకు పైగా సంపాదించే సువర్ణ అవకాశాన్ని స్కూల్ కోర్సులు ఆనర్స్ కోర్సుల ద్వారా కల్పిస్తుంది. ఈ ఇంటర్నేషనల్ కోర్సులైన బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ బీకాం ఆనర్స్ బిబిఏ లాజిస్టిక్లను ఎంజీయూ పరిధిలోని ప్రప్రదంగా ప్రవేశపెడుతున్న ఏకైన కళాశాల జాగృతి కళాశాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ కోర్సులలో చేరబోయే విద్యార్థులు మూడు రోజులు కళాశాలకు మూడు రోజులు కంపెనీలో ఇంటర్నెట్ షిప్‌కు హాజరవాల్సి ఉంటుందని, ఈ స్కూల్ ఆనర్స్ కోర్సుల ద్వారా చదువుతోపాటు డబ్బు సంపాదించే సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ సందర్భంగా ఎంజియూ ఓఎస్‌డి ప్రొఫెసర్ అల్వాల్ రవి నూతన కోర్సులు అనుమతి పత్రాన్ని యునివర్సిటీ తరపున కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజియూ కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ దోమల



రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

చేనేత, జౌళీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోచంపల్లిలో చేనేత కార్మికులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు కమిషనర్ కార్యాలయం నుండి ఇందుమతి, జాయింట్ డైరెక్టర్, రీజినల్ లిపిడ్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం, డీ.విద్యాసాగర్, ఇతర కార్మిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ చేనేత పథకాలు ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఇతర విషయాలపై చేనేత కళాకారులకు అవగాహణ కార్యక్రమం నిర్వమించారు. పోచంపల్లిలో చేనేత కార్మికులకు ఇస్తున్నటువంటి పొదుపు పథకం, నూలు సబ్సిడీ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీత వెంకటేశం, తడక రమేష్, చింతకింది మేష్, శశికథ, ఇతర కార్మికుల నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయికి రావాలి

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మోడల్ స్కూల్ రాంపూర్ తండాలో విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని వసతులు కల్పిస్తున్నారు. కాబట్టి విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ప్రతిభ చూపిన విద్యార్థునులకు మెమొంటోలను అందజేశారు. అనంతరం పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోమండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో మానె ఉమాదేవీ, సర్పంచ్ రమావత్, మంజుల మహేందర్‌నాయక్, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, పాల్గొన్నారు.

# గిరిజన తండాలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



మండలంలోని ముల్కలపల్లి గ్రామ పంచాయతీ భోజ్యా, కిమ్య తండా పరిధిలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు బీర్ల ఐలయ్యకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతల పండుగలో భాగంగా అమ్మవార్లను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటర్ ప్లాంట్ ఇచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు శాలువాతో సన్మానం చేశారు. వాటర్ ప్లాంట్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఇప్పటికే ఆలేరు నియోజకవర్గంలో సుమారు 170 గ్రామాలకు వాటర్ ప్లాంట్‌లు ఏర్పటు చేశామని, అదేవిధంగా అన్ని గ్రామాలకు వాటర్ క్యాన్లు కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

# తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన బీర్ల ఐలయ్య

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



మండలంలోని పెద్ద తండా రుస్తాపూర్ గ్రామాల్లో పలువురిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పెద్ద తండా గ్రామంలో బానోతు సురేందర్ రోడ్డు ప్రమాదంలో గాయాలుకాగా ధనవత్ తులసి ప్రమాదవశాత్తు క్రిందపడటంతో గాయలుకగా, రాజేష్ బైక్ పై నుండి కిందపడటంతో గాయపడగా, పల్లెపాటి వెంకటమ్మ మరణించగా ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మీరు వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 20 (ప్రభాతవార్త)

అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బంగారిగడ్డలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. వేడుకల్లో కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులున్నారు. అదేవిధంగా బిసి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. విద్యార్థులకు



అల్పాహారంగా సమకూర్చిన రాగి జావను అందజేశారు. ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## సర్కార్ విద్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవం పోసింది

ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, జూన్ 20, ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన సర్కారు విద్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవం పోసిందని ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా రూ.7.90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పిరాగి జావా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. కోట్లాది నిధులు వెచ్చించి ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించి, అవసరం ఉన్న చోట్ల కొత్త తరగతి గదులు, అదనపు గదులు నిర్మించిందన్నారు. బోధన పద్ధతుల్లోనూ అనేక మార్పులు చేసి, ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేస్తూ, కేజీ టు పీజీ ఉచిత విద్యలో భాగంగా గురుకులాలను నెలకొల్పిందన్నారు. ఆదర్శ పాఠశాలలను బలోపేతం చేసి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫాములను అందిస్తుందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశను తెచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, ఆర్డీఓ గోపిరామ్, ఎంపీడీఓ ఆర్కె శర్మ, ఎంఈఓ మాతృనాయక్, కమిషనర్ వెంకటయ్య, జయప్రకాశ్, నారాయణ, చిత్రం ప్రదీప్, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, అఫ్రోజ్, ప్రధానోపాధ్యాయులు రాములు, ఏఈ లస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సలహాదారుల న్యాయవాదిగా సుంకర ప్రదీప్తి

నేరేడుచర్లటౌన్ జూన్ 20 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన సీనియర్ మహిళ న్యాయవాది సుంకర ప్రదీప్తికి తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా సంస్థ నుండి అరుదైన పురస్కారం లభించింది. హుజూర్‌నగర్ మండల న్యాయసేవాధికార సంస్థలో ప్యానెల్ న్యాయవాదిగా పని చేస్తున్న సుంకర ప్రదీప్తి ఉచిత న్యాయ సలహాదారుల న్యాయవాదిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హుజూర్‌నగర్ న్యాయవాదుల ప్యానెల్ నుండి ఐదుగురు న్యాయవాదులకు ఈ అవకాశం దక్కగా అందులో ప్రదీప్తి ఒకరు. స్వతహాగా న్యాయవాదిని నియమించుకోలేని వారికి చైర్మన్ ఆదేశాల మేరకు ఉచిత న్యాయవాదిగా వారి తరపున వాదించవలసి ఉంటుంది. అలాగే న్యాయసేవా సంస్థకు సంబంధించిన అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం ఉంటుంది. నూరుపాళ్ల అర్హత కలిగిన న్యాయవాది సుంకర ప్రదీప్తికి ఈ పదవి దక్కడం వలన పట్టణ ప్రజలు, న్యాయవాదుల సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

## రాగిజావ పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 20 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలం కంకణాలగూడెంలోని హరిజనవాడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు సమకూర్చిన పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచు సర్పెల్లి శైలజ, ఉప సర్పంచు పాలెం వీరేష్, ప్రధానోపాధ్యాయులు బాలగోని యాదయ్య, ఉపాధ్యాయులు కవ్వ విజయ్‌కుమార్, కార్యదర్శి బచ్చనగోని సుభాష్ చంద్రబోస్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

దేవరకొండ, జూన్ 20, (ప్రభాతవార్త:



మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి దేవరకొండ కాంగ్రెస్ నేతలు కేతావత్ బిల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్, జగల్‌లాలు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాగార్జున సాగర్‌లోని వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి జానారెడ్డి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అనంతరం జానిరెడ్డికి మిఠాయిలు తినిపించి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ తర్వాత జానారెడ్డితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. వారి వెంట రవినాయక్, రాజేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌నాయక్, జైపాల్ నాయక్, అభిషేక్ నాయక్, మున్నా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

మఠంపల్లి జూన్ 20 (ప్రభాతవార్త)

ఇటీవల మఠంపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సత్తారపు వీరయ్య రోడ్డు ప్రమాదంలో చని పోయాడు. మంగళవారం వారి కుటుంబ సభ్యులకు రవి అన్న చేయూత ద్వారా ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గా లవారికి రవన్న అండగా ఉంటున్నాడని మీ ఇంటి బిడ్డగా మీసేవకు అంకితమయ్యేందుకు సిద్ధంగా ఉన్నాడని అ న్నారు. రవన్న చేయూత ద్వారా నియోజకవర్గవ్యాప్తంగా నిరుపేద కుటుంబాల వారికి ఆర్థికంగా సహాయం చేస్తూ ఎన్నో దేవాలయాలకు, పాఠశాలలకు ఆర్థికంగా తోడ్పడుతూ సామాజిక కార్యక్రమాలలో ముందుంటూ అందరికీ అండగా ఉంటున్నాడని అటువంటి వ్యక్తికి మనందరం చేయూతనిచ్చి రానున్న ఎన్నికలలో రవన్నకు మద్దతు తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాసారపు సుధాకర్, యల్లావుల శివశంకర్‌యాదవ్, వీరస్వామి, పిల్లుట్ల సాయిబాబా, బాబు, అన్వర్, వినయ్‌గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్య దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మఠంపల్లి జూన్ 20 (ప్రభాతవార్త)

మండలంలోని అల్లీపురం గ్రామంలోని పాఠశాలలో విద్య దినోత్సవం కార్య క్రమంలో హుజూర్‌నగర్ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని రూ.26లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. అల్లీపురం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న విద్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం మన ఊరు, మనబడి మంజూరైనరూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదులు, పాఠశాలలో వంటగది నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, పాఠశాలకు రంగులు వేయించడం వంటి పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అనేక నిధులు మంజూరు చేయడం జరిగిందని, అన్ని వర్గాల వారిని సమాన దృష్టితో చూస్తూ పేదల అభ్యున్నతికి ఎంతో చేస్తున్నారని అన్నారు. ముదావత్ పార్వతి, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, భరత్‌నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండమడుగులో డిజిటల్ క్లాసులు ప్రారంభం

బీబీనగర్, జూన్ 20 (ప్రభాతవార్త)



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా ఇంచార్జీ హెచ్ఎం చందా రమేష్ ఆధ్వ ర్యంలో కొండమడుగు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా డిజిటల్ క్లాస్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారంలను పంపిణీ చేశారు. సర్పంచు కడెం లతా రాజేష బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఎస్ఎంసి చైర్మన్ రాజమల్లేశం, వార్డు సభ్యులు రాజ్యలక్ష్మీ స్వామి, జ్యోతి శ్రీరామ్‌గౌడ్, దేశం శ్రీకాంత్, కడెం పాండురంగం, ఎఎంసి డైరెక్టర్ బీర ఐలయ్య, దేవస్థానం కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయునీఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులున్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జూన్ 20 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని బీబీనగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం, సత్యసాయి ట్రస్టు వారిచే ఏర్పాటు చేసిన రాగి జావా కార్యక్రమాన్ని, విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలను అందజేశారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజురెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

బీబీనగర్, జూన్ 20 (ప్రభాతవార్త)



గుర్తింపు లేని కంపెనీలకు చెందిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిఎ నిలిమా హెచ్చరించారు. బీబీనగర్‌లోని పలు ఎరువులు, విత్తనాల విక్రయ షాపులను మంగళవారం తనిఖీ చేశారు. విత్తనాల బ్యాగుల లేబుల్స్‌ను, బిల్లులు, రికార్డులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమాల్లో బీబీనగర్, పోచంపల్లి మండలాల ఎంఎఓ దీప్తి, ఖాన్ తదితరులున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూన్ 20 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక, నాణ్యమైన విద్య



- సర్కార్ బళ్లకు పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- అద్భుత ఫలిలాలు సాధిస్తున్న గురుకులాలు
- సర్కారుచదువు అంటే నాడు విముఖత
- అదే చదువకై నేడు బడిబాట
- నల్లగండలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు
- విద్యాదినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి
- విద్యార్థులకు రాగిజావా పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు కేంద్రంగా మారాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకు తొమ్మిదేళ్ళ వ్యవధిలో సాధించిన అధ్భుతమైన ఫలితాలే తార్కాణమని ఆయన స్పష్టం చేశారు. అందుకు విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు శ్రమ కారణమని ఆయన చెప్పారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడులలో భాగంగా మంగళవారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన విద్యా దినోత్సవం సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ సర్కార్ బళ్ళకు పెరుగుతున్న సంఖ్యనే ప్రభుత్వ పాఠశాల పనితీరును ప్రతిభింబింప చేస్తుందన్నారు. 2014కు పూర్వం డ్రాప్ ఔట్స్ పెరిగిన అంశాన్ని ప్రైవేట్ పాఠశాలలకున్న డిమాండ్‌ను ఆయన ప్రస్తావించారు. అటువంటి దుస్థితి నుండి ప్రభుత్వ పాఠశాలలోనే క్యాలిటీ, క్వాలిఫికేషన్ ఉన్న ఉపాధ్యాయులున్నారని అంశాన్ని తల్లిదండ్రులు గుర్తించడమే ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగంలో సాధించిన మార్పుకు సంకేతమన్నారు. ఒక్క నల్లగొండ జిల్లాలోని 23వేల మంది విద్యార్థులు సంఖ్యపెరిగనట్లు ఆయన వివరించారు. ఇదంతా మనమంతా కష్టపడినందున విద్యారంగంలో సాధించిన అభివృద్ధి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారు. ప్రైవేట్ పాఠవాలల్లో ఎలాంటి క్వాలిపికేషన్ లేకుండా టీచర్లు పని చేస్తారని అన్నారు. విద్యారంగంలోనే కాక వ్యవసాయ, మంచినీటి, కరెంటు, ఇతర విషయాల్లో ఎంతో అభివృద్ధి ప్రగతి సాధించామని ఆయన అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాగునీటి సమస్య ఉండేది. నేడు ఇంటింటికి మంచినీటి సౌకర్యం కల్పించామని గతంలో త్రాగునీటి వలన ఫ్లోరోసిస్‌తో నాశనం అయితే మూడు సంవత్సరాలుగా నల్లగొండ తెలంగాణరాష్ట్రంలో ఒక్క ఫ్లోరోసిస్ కేసు నమోదుకాలేదని అన్నారు. 10లక్షల ఎకరాల వ్యవసాయం సాగు గతంలో ఉంటే నేడు 25లక్షల ఎకరాల వ్యవసాయం సాగు చేస్తున్నట్లు ఆయనతెలిపారు. దేశంలో 2లక్షల 50వేల గ్రామపంచాయితీలు ఉంటే 20 అవార్డులు కేంద్రం ప్రకటిస్తే అందులో 19 అవార్డులు తెలంగాణకే వచ్చాయన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మన ఊరు మన బడికార్యక్రమం తీసుకువాచ్చరని ఆయన తెలిపారు. విద్యారంగంలో సమూల మార్పులు తెస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే లేని విధంగా మన నల్లగొండ జిల్లాలోని అత్యధిక ప్రభుత్వ పాఠశాలలు ఉన్నట్లు ఆయన తెలిపారు.గురుకుల పాఠశాలల్లో ఐదు లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో 23లక్షల మంది వి ద్యా ర్థు లు చదువుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎంఎల్‌సి కోటిరెడ్డి మాట్లాడుతూ గతంలో అరకొర బడ్జెట్ కేటాయించేవారని, ప్రభుత్వం విద్యరంగం పటిష్టతకునిధులు కేటాయించి పటిష్టం చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లాలో 2లక్షల 19వేల మంది విద్యార్థులు ఉంటే నేడు 2లక్షల 40వేల 600 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 2014 తర్వాత మన ఊరు మన బడి కార్యక్రమం కింద 517పాఠశాలలను ఎంపిక చేసి రూ. 174.61కోట్ల అంచనాతో పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల విషయంలో ప్రత్యేకంగా రీడింగ్ కోసం పాఠశాలల్లో 152 గ్రంథాలయాలను ఈరోజు నుండి ప్రారంభిస్తున్నట్లు ఆయనతెలిపారు. 127 హైస్కూల్ డిజిటల్ క్లాసులు కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ కుమార్, శాసనమండలి సభ్యులు యంసి కోటిరెడ్డి, ట్రైకార్‌చైర్మన్ రామచంద్రనాయక్, గొర్రెలమేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, స్థానికసంస్థల అధనపుకలెక్టర్ ఖుష్బూగుప్తా, ఉన్నత విద్యా మండలి సభ్యులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# 26న నల్లగొండకు బండి సంజయ్ రాక




**ప్రభాతవార్త, నల్లగొండ :** ఈ నెల 26న నల్లగొండలో జరిగే బిజెపి బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో నిర్వహించే బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహాజన సంపర్క్ అభియాన్ పేరుతో మే 30 నుండి జూన్ 30 వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 10 వేల మందితో బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య, మొరిశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, పుల్కరం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత



ప్రభాతవార్త, సూర్యాపేట

గ్రంధాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా గ్రంధాలయ ఆవరణలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మహిళా అభ్యర్థులు చదువుకునేందుకు నిర్మించిన అదనపు షెడ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేరై ఉద్యోగాలు సాధించుకోవాలన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి రోజు 200 మంది యువకులు 120 మంది మహిళలు పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర మన్ పుట్ట కిషోర్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు, కౌన్సిలర్లు తాహేరాపాషా, స్రవంతి, గ్రంధాలయ కార్యదర్శి సీతారామశాస్త్రి, గ్రంధాలయ అధికారులు శ్యాంసుందర్‌రెడ్డి, రంగారావు, విజయభాస్కర్, సృజన తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్గొండ జిల్లా : మునుగోడు, చండూరు రూరల్
సూర్యాపేట జిల్లా : హుజూర్‌నగర్, టౌన్, రూరల్, అడ్డగూడూరు
యాదాద్రి భువనగిరి జిల్లా : భువనగిరి రూరల్, చౌటుప్పల్ రూరల్, రాజాపేట, మోటకొండూరు

సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364